తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | బుధవారం-11- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 15 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# తెలంగాణలో 3 రోజులు భారీ వర్షాలు

ద్రోణుల ప్రభావంతో తెలంగాణలో మూడ్రోజుల పాటు భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇవాళ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, మెదక్, వరంగల్, హైదరాబాద్, రంగారెడ్డితో పాటు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. బుధవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, మహబూబ్ నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గురువారం ఉమ్మడి మహబూబ్ నగర్‌తో పాటు వికారాబాద్ జిల్లాలో భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

# విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద భీమా

- డిప్యూటీ సీఎం వ్యాఖ్యలు – సంతృప్తికరమైన సంక్షేమ చర్య
- ఉద్యోగుల యోగక్షేమం కోసం చొరవతో తీసుకున్న నిర్ణయం
- విద్యుత్ శాఖ ప్రాధాన్యతపై డిప్యూటీ సీఎం వివరణ
- హోదా కాకుండా బంధం ప్రధానమని స్పష్టం
- ఖాతా ఓపెన్ చేసిన ఉద్యోగులకు అదనపు ప్రయోజనాలు
- విద్య, వివాహానికి ఆర్థిక చేయూత
- విద్యుత్ శాఖ ఉద్యోగులకు పూర్తిస్థాయి భరోసా
- విద్యుత్ డిమాండ్ పెరుగుదల – ఉద్యోగుల కృషికి అభినందనలు
- పునర్నిర్మాణ ప్రాజెక్టులు, పెట్టుబడులకు తెలంగాణ కేంద్రం
- గ్రీన్ ఎనర్జీ లక్ష్యంతో 2025 కొత్త విద్యుత్ విధానం
- 2030 నాటికి 20,000 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యం
- నూతన విద్యుత్ సరఫరా వ్యవస్థకు ప్రణాళిక
- విద్యుత్ శాఖను అగ్రస్థానంలో నిలిపేందుకు ఉద్యోగుల కృషి అవసరం





హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్ర, దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న 50,868 మంది విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం కోసం బ్యాంకర్లతో ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా బ్యాంకర్లతో ఒప్పందం అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కోసం పనిచేసే సంస్థల్లో విద్యుత్ సంస్థ ప్రధానమైనది ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది కుటుంబాల గురించి వారి యోగ క్షేమాల గురించి ఆలోచించి తీసుకున్న ఈ ప్రమాద బీమా పథకం వ్యక్తిగతంగా తనకు బాగా తృప్తిని ఇచ్చిందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు రాత్రి, పగలు అని తేడా లేకుండా శ్రమిస్తారు, ప్రకృతి వైపరీత్యాలకు ప్రాణాలు అడ్డంపెట్టి విధుల్లో నిమగ్నమవుతారు అందుకే వారి కుటుంబాల యోగక్షేమాల కోసం ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకు వచ్చాం అన్నారు. విద్యుత్ శాఖరాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఇందనంగా ఉపయోగపడే ప్రధాన శాఖ అని తెలిపారు. లైన్ మెన్ మొదలు సీఎండీ స్థాయి వరకు పనిచేసే ఉద్యోగులందరికీ కుటుంబాలు ఉంటాయి హోదాలు వేరైనా కుటుంబం విషయానికి వచ్చేసరికి ఒకే రకమైన బంధం అనుబంధం, బాధ్యత ఉంటుందని తెలిపారు.

మిగతా 2లో..

# మంత్రివర్గ శాఖల కేటాయింపుపై ఉత్కంఠ..!

- అధిష్ఠానంతో సీఎం రేవంత్ రెడ్డి కీలక చర్చలు
- ఒకరిద్దరు మంత్రుల పనితీరుపై అసంతృప్తి
- శాఖల మార్పులపై పరిమిత మార్పులా? సమూలమా?
- కీలక మంత్రుల వద్ద ఉన్న శాఖల మార్పుపై ఊహాగానాలు
- కొత్త మంత్రులకు కీలక శాఖలు కేటాయించాలనే చర్చ
- విస్తరణలో అవకాశం దక్కనివారి అసంతృప్తి
- దిల్లీ ప్రయాణాల్లో తర్జన భర్జనలు
- శాఖల మార్పులపై అధిష్ఠానం ఆలోచనలు
- విస్తరణపై తుది స్పష్టత రానిదే పార్టీలో ఊహాగానాలు



న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఏడాదిన్నర తర్వాత మంత్రివర్గ విస్తరణ చేపట్టగా.. ఇప్పుడు అందరి దృష్టి శాఖల కేటాయింపు పైకే మళ్లింది. మంత్రుల శాఖల్లో సమూల మార్పులు జరుగుతాయా లేదా విస్తరణలో కొత్తగా పదవులు దక్కించుకున్న వారికి శాఖల కేటాయింపుల వరకే ప్రక్రియ పరిమితం అవుతుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఒకరిద్దరు మంత్రుల విషయంలో పార్టీ అధిష్ఠానం అసంతృప్తితో ఉందని, వారి శాఖల్లో మార్పులు జరగవచ్చనే ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. అయితే, మార్పులు జరిగితే ఒకరిద్దరికి పరిమితం కాదని,

మిగతా 2లో..

# ఆషాడ బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

- 26 నుండి జూలై 24 వరకు నిర్వహణ
- రూ.20 కోట్లు మంజూరు
- హైదరాబాద్ సాంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల ఉత్సవాలు
- జోగినులకు , శివసత్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలి
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా
- పగడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- -మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఆదేశాలు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఈనెల 26 నుండి జూలై 24 వరకు నిర్వహించు ఆషాడ మాస బోనాలను రంగ రంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ పొన్నం ప్రభాకర్,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ లోని ఎంసిహెచ్ఆర్డి తుంగభద్ర బ్లాక్ లో ఆషాడ బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ , రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ

మిగతా 2లో..

# కవిత అరెస్టు...

ఆర్టీసీ బస్ పాస్ ధరల పెంపునకు నిరసనగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని బస్ భవన్‌ను జాగృతి కార్యకర్తలు, నాయకులు ముట్టడిరచారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో కవితను అరెస్టు చేసిన పోలీసులు, ఆమెను చాంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



# రాష్ట్ర చరిత్రలో తొలిసారి మాజీ సీఎం క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరు

- అవకతవకలపై జస్టిస్ పినాకి కమిషన్ కీలక ఆధారాల సేకరణ
- విభిన్న అధికారుల నుంచి సాక్ష్యాలు
- కాళేశ్వరం ప్రణాళిక మార్పులపై కమిషన్ లోతైన ప్రశ్నలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలపై విచారణలో భాగంగా జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ బుధవారం ఉదయం 11.30కి మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించనుంది. విచారణ కమిషన్ ఎదుట ఓ మాజీ ముఖ్యమంత్రి హాజరు కానుండడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి కావడంతో దీనికి ప్రాధాన్యత సంతరించుకుంది.

మిగతా 2లో..

# రూ.2125 కోట్ల పెట్టుబడులు... 5020 మందికి ఉపాధి

- యూఏఈ కంపెనీలు శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ పెట్టుబడి
- రాష్ట్రానికి చెందిన అయిదు కంపెనీలతో అవగాహన ఒప్పందం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

7లో..



# గిరిజన కేఫెటేరియా, ఆలయాలను ఆవిష్కరించిన సీతక్క

- గిరిజన మ్యూజియంలో ట్రైబల్ కేఫెటేరియా, ఆలయాల ఆవిష్కరణ
- మంత్రి సీతక్క, డిప్యూటీ స్పీకర్ రామచంద్రునాయక్ శుభారంభ కార్యక్రమం
- పదకొండు గిరిజన దేవాలయాలకు అధికారిక ప్రారంభోత్సవం
- గిరిజన రుచుల విందులో నేతల పాల్గొనడం విశేషం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్లోని మాసాబ్ ట్యాంక్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖకు చెందిన గిరిజన సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణ సంస్థ నెహ్రూ శతజయంతి గిరిజన మ్యూజియం ఆవరణలో ఏర్పాటు చేసిన ట్రైబల్ కేఫెటేరియా, గిరిజన ఆలయాలను రాష్ట్ర పంచాయితీరాజ్

మిగతా 7లో..



# హైదరాబాద్ లోని జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో ఫీజు రాయితీ

- డీఈఓ రోహిణి ఉత్తర్వులు జారీ
- కృతజ్ఞతలు తెలిపిన హెచ్ యూజే,-టీడబ్ల్యూజేఎఫ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని హైదరాబాద్ జిల్లా విద్యాశాధికారి (డీఈఓ) ఆర్.రోహిణి యాజమాన్యాలను కోరారు.

మిగతా 6లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక


# విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద భీమా

(మొదటి పేజీ తరువాయి)

ఇంటి పెద్ద కు ఊహించని ప్రమాదం ఏదైనా ఎదురైతే ఆ కుటుంబం తలకిందులవుతుంది గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయి, ఆ పరిస్థితులు ఏర్పడ వద్దని మనసా, వాచా కోరుకుంటున్నా అనుకోకుండా అలా జరిగితే ఆ కుటుంబాలు తలకిందులయ్యే పరిస్థితులు రాకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకానికి శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్తు సిబ్బందిలో నమ్మకం, ధైర్యాన్ని ఇవ్వడం కోసం ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ఈ పథకాన్ని తీసుకువచ్చాం దీనిద్వారా ఉద్యోగుల్లో మనోధైర్యం పెరుగుతుంది ప్రభుత్వం పైన నమ్మకం కలుగుతుంది ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం మా బాధ్యతగా భావిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. %ూపఱ% లో ఖాతా తెరిచిన విద్యుత్ ఉద్యోగులకు కేవలం ప్రమాద బీమా నే కాకుండా పెళ్లి, విద్యాపరమైన ఆర్థిక సహాయం లోను రుణాలు అందించి చేయూతను ఇవ్వనున్నారని తెలిపారు. శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 80 లక్షల పరిహారం అందుతుందని తెలిపారు.ఈ ఖాతా తెరిచిన ఉద్యోగులు అకౌంట్ లో జీరో బ్యాలెన్స్ ఉన్నప్పటికీ సేవలు వినియోగించుకోవచ్చు, %ఔవ్షఱతీస%, చెక్ బుక్ సేవల పైన ఎటువంటి చార్జెస్ ఉండవని తెలిపారు. సహజ మరణం చెందితే పది లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందని, ఉద్యోగితోపాటు నలుగురు కుటుంబ సభ్యులకు కలిపి 20 లక్షల వరకు బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు.

యూనివర్సిటీ నుంచి బయటికి వచ్చిన తర్వాత

1990లో తాను ఒక జాతీయ బ్యాంకు కు డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేశారు. ఆనాడు ఎడ్యుకేషన్ లోన్ ఇవ్వాలంటే అనేక నిబంధనలు ఉండేవి, అర్బన్ ప్రాపర్టీ లేదా నెలవారి జీతం వచ్చే వారికే ఎడ్యుకేషన్ లోన్ ఇచ్చే వారిని వివరించారు.




విద్యార్థుల బాధలను స్వయంగా చూసినవాడిగా నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఎంతోమంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారు వారందరికీ రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది, రూరల్ ప్రాపర్టీ, నెలవారి జీతం లేకున్నా ఎడ్యుకేషన్ లోన్ ఇవ్వాలని బోర్డులో తీర్మానం పెట్టి తాను ఆమోదింప చేశానని గుర్తు చేశారు. నాటి ప్రతిపాదనల మూలంగా డాక్టర్ పట్టాభి ఎడ్యుకేషన్ లోన్, డాక్టర్ పట్టాభి కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలు వెలుగులోకి వచ్చాయని ఆనాడు రవీంద్రభారతిలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి ప్రారంభించామని డిప్యూటీ సీఎం నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈనాటి చదువులకు రెగ్యులర్గా జీతాలు వచ్చే వారు కూడా ఆ ఖర్చులు భరించలేని స్థాయిలో ఉన్నాయి అని తెలిపారు. తాజా పథకంలో విద్య, వివాహలోన్తో ఉద్యోగస్తులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగం నుంచి సీఎం డి వరకు వర్తించే ఈ పథకాన్ని తీసుకురావడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి తృప్తినిచ్చే కార్యక్రమం అన్నారు.రాష్ట్ర దేశ అభివృద్ధికి అత్యంత ఎక్కువగా ఉపయోగపడే శాఖ విద్యుత్ శాఖ అన్నారు, ఏ ఉత్పత్తి జరగాలన్న విద్యుత్ అనివార్యం, మనిషి బతకడానికి అవసరమయ్యే ఆక్సిజన్ కొద్దిసేపు ఆగితే ఎంత ప్రమాదమో విద్యుత్ సరఫరా కొద్దిసేపు ఆగిన కూడా అంతే ప్రమాదం అన్న పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయని తెలిపారు.

2023 తో పోలిస్తే 2025 లో పిక్ డిమాండ్ 17,162 మెగావాట్లు వచ్చింది గతంతో పోలిస్తే 2000 మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగిన విద్యుత్ సరఫరా లో చిన్న అంతరాయం లేకుండా రాష్ట్ర విద్యుత్ సిబ్బంది చూసుకున్నారని ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా రకరకాల ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రారంభం అయ్యాయి, రీజినల్ రింగ్ రోడ్డు తో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే వివిధ క్లస్టర్లతో ప్రపంచ నలుమూలల నుంచి పెట్టుబడి కోసం అంత హైదరాబాద్కు తరలి వస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు కేంద్రంగా మారిందని, తెలంగాణ రైజింగ్ రైజింగ్ అంటూ అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ ఉత్పత్తి పెంచడంతోపాటు కాలుష్య రహిత గ్రీన్ ఎనర్జీని సమకూర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో పని చేస్తుందని వివరించారు. గత పది సంవత్సరాలు ప్రత్యేక విద్యుత్ పాలసీ లేకపోవడంతో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకబడిపోయామని వివరించారు. ఈ లోటును గుర్తించి ప్రభుత్వం ఏర్పడగానే 2025 న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చాం, రాష్ట్రంలోని ఓనర్లోని వాడుకోవడమే కాకుండా దేశవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వనరుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నాం 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. ఒకవైపు ఉత్పత్తి పెంచుకుంటూనే సరఫరాలో 75% టార్గెట్ కు చేరుకోగానే సరఫరా వ్యవస్థను అప్డేట్ చేసుకుంటూ ముందుకు పోతున్నామని అందుకే అదనంగా రెండు వేల మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా ఈ వేసవిలో విద్యుత్ సరఫరా జరిగిందని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ పథకం ద్వారా విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలు ధైర్యంగా, నమ్మకంగా, భరోసాతో ముందుకు పోతాయన్న విశ్వాసాన్ని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలని సిబ్బంది ఈ లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంధన శాఖ సీఎం డి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ శాఖల కేటాయింపుపై ఉత్కంఠ..!

(మొదటి పేజీ తరువాయి)

సమూలంగా జరిగే అవకాశం ఉంటుందని, లేదా విస్తరణలో అవకాశం పొందినవారికి శాఖలు కేటాయించడం వరకే పరిమితం కావొచ్చని మరికొందరు నాయకులు పేర్కొంటున్నారు. సోమవారం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. మంగళవారం ఉదయం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేతోనూ చర్చలు జరిపారు. అనంతరం అగ్రనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జునఖర్గేలతో రేవంత్‌రెడ్డి సుదీర్ఘ మంతనాలు జరిపినట్లు తెలిసింది. దాదాపు రెండు గంటల చర్చల అనంతరం కూడా శాఖలపై స్పష్టత రాలేదని సమాచారం. కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో జరిగిన చర్చల్లో ఒకరిద్దరు మంత్రుల పనితీరుపై లోతుగా చర్చ జరిగినట్లు తెలిసింది. సీఎం ఇంకా ఢిల్లీలోనే ఉన్నారు. శాఖల కేటాయింపుపై మరింత కసరత్తు కోసం అందుబాటులో ఉండాలని ఆయనను అధిష్ఠానం పెద్దలు కోరి ఉండొచ్చని పార్టీ నాయకులు చెబుతున్నారు. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం రాత్రి ఢిల్లీ వెళ్లారు. అక్కడ వేగంగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఆయనే వెళ్లారా లేక అధిష్ఠానం పిలిచిందా అన్నదానిపై స్పష్టత లేదు. ఉప ముఖ్యమంత్రి భట్టి కూడా బుధవారం ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలిసింది.

**ఇటు బుజ్జగింపులు.. అటు చర్చలు**

మంత్రివర్గ విస్తరణలో జి.వివేక్, వాకిటి శ్రీహరి, లక్ష్మణ్‌కుమార్‌లకు చోటు లభించగా... అవకాశం కోసం ఎదురుచూసినా రానివారు అసంతృప్తితో ఉన్నారు. ఒకవైపు వీరిని బుజ్జగించే పనిలో నిమగ్నమై ఉండగా, ఇప్పుడు శాఖల కేటాయింపుపై అధిష్ఠానం విస్తృతంగా చర్చలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇద్దరు కీలక మంత్రుల వద్ద రెండేసి ముఖ్య శాఖలు ఉన్నాయి. ఓ మంత్రి నుంచి ప్రధానమైన ఓ శాఖను మార్చి.. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న ఓ శాఖను ఆయనకు ఇవ్వొచ్చని ప్రచారం ఉంది. అయితే, ఆయన పనితీరుపై అధిష్ఠానం అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. జనవరిలో మంత్రులతో నిర్వహించిన సమావేశంలోనూ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. మరో సీనియర్ మంత్రి వద్ద ఉన్న రెండు శాఖల్లో ఒక దాన్ని ఇంకో మంత్రికి ఇచ్చి... ఆయన వద్ద ఉన్న శాఖను ఈయనకు ఇచ్చే అవకాశం ఉన్నట్లు కూడా ప్రచారంలో ఉంది. అయితే మంత్రుల శాఖలను మార్చడానికి నిర్ణయిస్తే సమూల మార్పులకు దారితీస్తుందని, ఇది కొత్త సమస్యలను సృష్టించే అవకాశం ఉందని కొందరు పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత తక్కువ మార్పులు చేయడం లేదా కొత్తవారికి శాఖలు కేటాయించడం వరకే పరిమితం కావాలని సీఎం సూచించినట్లు ప్రచారం జరుగుతున్నా... దీనిపై స్పష్టత లేదు. కొత్త మంత్రులకు కూడా ముఖ్యమైన శాఖలు కేటాయించాలనే అభిప్రాయంతో అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కనివారితో పాటు ఓ మంత్రి సైతం అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారంలో ఉంది. తాజాగా మంత్రివర్గంలో చేరిన ఓ నాయకుడు తనకు కీలక శాఖ అప్పగించాలని అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు తెలుస్తోంది.

# ఆషాడ బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆషాడ బోనాల ఉత్సవాల నిర్వహణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. ఉత్సవాలు ఈనెల 26 నుండి ప్రారంభమై జూలై 24 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 26న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి ఆలయంలో ఉత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు. జూన్ 29న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానంలో ఎదుర్కోలు, 13న రంగం( భవిష్యవాణి) నిర్వహించడం జరుగుతుందని, జూలై 1న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో కళ్యాణం, పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం, జూలై 20న సింహ వాహిని మహంకాళి ఆలయం, మీరాళం మండి శ్రీ మహా కాళేశ్వర దేవాలయం, శాలిబండ శ్రీ అక్కన్న మాదన్న ఆలయం, చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం, కార్వాన్ శ్రీ దర్బార్ మైసమ్మ దేవస్థానం, కార్వాన్ సబ్జి మండి శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో ఆషాడ బోనాలను లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం 28 ప్రధాన దేవాలయాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తుందని అందులో దేవాలయాల్లో మంత్రులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని మిగతా 19 దేవాలయాల్లో ఈవోలు, దేవాదాయ శాఖ అధికారులు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. ఏనుగు అంబారీ ఊరేగింపు జూలై 14న శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో,20 న శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం సబ్జీ మండి, జూలై 21న అక్కన్న మాదన్న దేవస్థానం అంబారీ ఏనుగు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రధాన దేవాలయాల వద్ద రోడ్లకు మరమ్మత్తులు చేపట్టవలసిందిగా, దేవస్థాన పరిసరాలు పరిశుభ్రంగా, హైజానిక్ గా ఉండేలా శానిటేషన్ పనులు చేపట్టాలని, దేవాలయాల చుట్టూ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. భక్తులకు సురక్షిత మంచినీరు అందించాలని, నీటి ప్యాకెట్లు పంపిణీ చేయాలని, ప్రధాన ఆలయాల వద్ద నేటి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచాలని హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి అధికారులను, బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో, దేవాలయాల వద్ద భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఐసిడిఎస్ సహకారంతో అందించాలని మంత్రులు సూచించారు.




అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ముందుగా దేవాలయాల్ని సందర్శించి తదుపరి ప్రణాళిక ప్రకారం సిబ్బందితోపాటు ఫైర్ ఇంజన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో దేవాలయాలు ఇతర ప్రాంతాల్లో భారీ కేట్లతోపాటు , వాటర్ ప్రూఫ్ జనరేటర్లు, షామియానాలు అలాగే మ్యాట్స్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా గత బోనాల్లో కేటాయించిన బస్సుల కంటే అధికంగా ఆర్టీసీ బస్సులను కేటాయించటం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. బోనాల ఉత్సవాల లలో700 కళాకారులచే సంస్కృతి కార్యక్రమాలు, ప్రదర్శనలు అద్భుతంగా చేపట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నలుబై దేవాలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే అమ్మవారి ఊరేగింపులో కళా ప్రదర్శనలు చేపట్టనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.ఆషాడ బోనాలు ఢిల్లీ తో పాటు విజయవాడలో కూడా నిర్వహించనున్నట్లు అలాగే భ్రమరాంబ శ్రీశైలం దేవాలయాలను కూడా బోనాల ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి అధికారుల ఆదేశించారు.

వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు చేపట్టాలని వచ్చే భక్తులు, ప్రజలకు వైద్య సేవలు అందాలని సూచించారు. గోల్కొండ వద్ద 6 క్యాంపులు, సిపిఆర్ ట్రైనింగ్ సెంటర్ ను అలాగే అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని మిగతా 30 దేవాలయాల పరిధిలో మెడికల్ క్యాంపులతోపాటు అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు అలాగే బోనాల ఉత్సవాలు ఉట్టిపడేలా నిర్దేశించిన ప్రాంతాలలో 12 ఎల్ఈడి లను ఏర్పాటు చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు.దేవాలయ ప్రాంతాల్లో భక్తుల తొక్కిసలాట జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని దేవాలయ ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఉంచడంతోపాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అలాగే కంట్రోల్ రూమ్ ద్వారా భక్తుల రద్దీని నిరంతరం పరిశీలించాలని, సోషల్ మీడియాలో వచ్చే వార్తలను పై సత్వరమే స్పందించాలని పోలీస్ అధికారులను మంత్రులు ఆదేశించారు.

**పండుగలకు ముందు అన్ని చెక్స్ క్లియర్...**

దేవాలయాలకు ఇచ్చే చెక్స్ రెవెన్యూ %డ% ఎండోమెంట్ కోఆర్డినేట్ చేసుకొని పండుగలకు ముందే పూర్తి చేయాలని, అధికారులు ఉద్యోగం లాగ కాకుండా సేవ చేస్తున్నామనే దృక్పథంతో పని చేయాలని మంత్రులు సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో దేవాలయ నిర్వాహకులతో ఆషాడ బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు.అనంతరం దేవాలయాల కమిటీలతో మంత్రులు సమావేశం నిర్వహించారు. శాంతి, భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని, అధికారులు ఎక్కడా లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు. ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో జరిగిన ఈ ఆషాడమాస బోనాల రివ్యూ మీటింగ్‌లో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీల చైర్మన్లు, సభ్యులతోనూ సమావేశం కొనసాగింది. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , డీజీపీ జితేందర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, సిపి సివి ఆనంద్ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, పోలీస్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా, అడిషనల్ డీజీ ఎం ఎం భగవత్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, హెచ్ఎండిఏ కమిషనర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రంగారెడ్డి కలెక్టర్ నారాయణ రెడ్డి, టీఎస్ఎస్ సంచాలకులు మామిడి హరికృష్ణ, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డి ఎస్ జగన్ వివిధ శాఖల ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రలో తొలిసారి మాజీ సీఎం క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరు

(మొదటి పేజీ తరువాయి)

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ 2023 అక్టోబర్ 21న కుంగిపోగా.. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం లోపాలు బయటపడ్డాయి. ఈ మూడు బరాజ్‌ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14న సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్‌తో రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది.

బరాజ్‌లకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్ల తయారీ, నిర్మాణంతోపాటు నిర్వహణ, పర్యవేక్షణలో పాల్గొన్న నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఐఏఎస్, మాజీ ఐఏఎస్ అధికారులకు కమిషన్ ఇప్పటికే క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించి కీలక సాక్ష్యాధారాలను సేకరించింది. బరాజ్‌ల ప్రాంతం ఎంపికతోపాటు ఇతర కీలక నిర్ణయాలను నాటి సీఎం కేసీఆర్ తీసుకున్నారని పలువురు మాజీ ఇంజనీర్లు, ఐఏఎస్ అధికారులు విచారణ కమిషన్ ముందు సాక్ష్యం ఇచ్చారు.

**వచ్చే నెలాఖరులోగా ప్రభుత్వానికి నివేదిక..**

ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన వేలాది ఫైళ్లను జల్లెడ పట్టిన విచారణ కమిషన్ ఎన్నో అవకతవకతలను గుర్తించింది. క్రాస్ ఎగ్జామినేషన్‌లో పాల్గొనే సాక్షులకు వాటి ఆధారంగా కీలక ప్రశ్నలను సంధిస్తోంది. ప్రాణహిత-చెవెళ్ల ప్రాజెక్టు స్థానంలో కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు నిర్మించాల్సి వచ్చింది? తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు బరాజ్ ప్రాంతాన్ని ఎందుకు మార్చారు? బరాజ్‌ల నిర్మాణానికి సంబంధించిన నిర్ణయాలను ఎవరు తీసుకున్నారు? వాటికి మంత్రివర్గ ఆమోదం ఉందా? కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్)ను ఎందుకు ఏర్పాటు చేశారు? బరాజ్‌లలో నిరంతరం నీళ్లు నిల్వ చేయాలని ఆదేశించింది ఎవరు? వంటి అంశాలపై కమిషన్ లోతుగా ప్రశ్నిస్తోంది.

విచారణ చివరి దశకు చేరడంతో ఈ నెల 6న మాజీ ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, 9న మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. చివరగా బుధవారం కేసీఆర్‌ను ప్రశ్నించనుంది. ఇప్పటివరకు కమిషన్ గుర్తించిన అవకతవకతలను కేసీఆర్ ముందు ఉంచుతూ ఆయన నుంచి వివరణ కోరనున్నట్లు తెలిసింది. కేసీఆర్‌ను ప్రశ్నించడంతో సాక్షుల క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియ ముగియనుంది. వచ్చే నెలాఖరులోగా ప్రభుత్వానికి కమిషన్ తన నివేదికను అందజేసే అవకాశం ఉంది.

# విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

- ఆర్టీసీలో ఉచిత బస్ పాసులు ఇవ్వాలి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ, తెలంగాణ రాష్ట్రంలోని 10లక్షలకు పైగా పేద,మధ్యతరగతి, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్తుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారిపై పెను భారం పడుతుందని ఆర్టీసీ యాజమాన్యం నెలకు రూ .400 ఉన్న బస్ పాస్ చార్జీని రూ.600 కు పెంచుతూ 3నెలల ప్యాకేజీని రూ.1200 నుంచి రూ.1800 పెంచుతూ 20% పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపారని, ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్లను ఇవ్వకుండా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్ పాస్ చార్జీలను పెంచడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీల పెంచినమంటే అదే విధంగా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్లను కూడా పెంచాలని, ఆర్టీసీలో విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని పెంచిన 20 శాతం బస్సు చార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# తొలగించబడిన ఆంధ్రప్రదేశ్ బీసీ కులాలను తెలంగాణలో చేర్చవద్దు !

- కెఎన్‌వి అధ్యక్షులు పాపని నాగరాజు డిమాండ్


హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బీసీ కులాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత తెలంగాణలో లేని బీసీ కులాలను గత తెరాస ప్రభుత్వం తొలగించింది. ఆ తొలగించిన బీసీ కులాలను తెలంగాణలో మళ్లీ ఏపీ జాబితాలో నుంచి తొలగించారో అదే జాబితాలో చేర్చమని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అడగడం, ఆ వెంటనే బీసీ కమీషన్‌ను పురామాయించడం, ఆ వెంటనే పబ్లిక్‌హియరింగ్‌కు పిలవడం అంటేనే తెలంగాణ బీసీ సమాజానికి ద్రోహం తలపెట్టినట్లేనని కుల నిర్మూలన వేదిక, ఇండియన్ స్టూడెంట్స్ యూనియన్ ఐఎస్‌యు అభిప్రాయ పడుతుంది, వ్యతిరేకిస్తుంది. ఈ ఆంధ్ర బీసీ కులాలు తెలంగాణలోకి తీసుకురావడం కోసం ఆత్రుత పడుతున్న తెలంగాణ బీసీ ద్రోహులకు తగిన బుద్ధిచెప్పక తప్పదని హెచ్చరిస్తున్నాం. పీడిత తెలంగాణ బీసీ ప్రజలు స్వాగతించబద్దని కోరుతున్నాం. ఇప్పటికైన బీసీ తెలంగాణ సంఘాలు, మేధావులు, రాజకీయ పార్టీలు, ప్రతిపక్షాలు వాళ్లు స్పష్టత చేయాలి. అంతే కాదు, ఎందుకోసం తెలంగాణ రాష్ట్రన్నీ తెచ్చుకున్నామో కూడా స్పష్టం కూడా చేయాలి? ఇప్పటికే తెలంగాణలో, ఆంధ్ర వలస పెత్తందారీ కులాల దోపిడీ ఎక్కువైంది. అదే క్రమంలో అభివృద్ధి అయినా ఆంధ్ర అణగారిన కులాలు వలన తెలంగాణ పీడిత కులాల వారు అన్యాయంకు గురవుతారు.

బీసీ జాబితాలో తూర్పు కాపుల్ని చేర్చవద్దని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఆందోళన చేసిన చరిత్ర ఉంది. ఆనాడు బీసీలకు చేయాల్సిన ద్రోహాన్ని ఆనాటి బీసీ సంఘాలన్నీ చేశాయి. అదే వరుస క్రమాన్ని అనుసరిస్తే నేటి బీసీ కుల సంఘాలుగా ఇంకా ఉండటం అంటే బీసీలకు ద్రోహాన్ని తలపెట్టడమే అవుతుంది. తూర్పు కాపులు పాలక, భూస్వామ్య, పెత్తందారి ఆధిపత్య కులాలు. మిగితా కులాలు పాలక, పెత్తందారుకులాలు కాకపోయినా తెలంగాణ బీసీ కులాల కన్నా అభివృద్ధి కులాలే. కావున తెలంగాణలో ఉన్నటువంటి బీసీ కులాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతికంగా వెనుకబాటు తనానికి గురైన పరిస్థితి ఉంది. ఒకవేళ ఆ కులాల్ని ఇక్కడ చేర్చడం వలన ఇక్కడి బిసి కులాల అభివృద్ధికీ విఘాతం కలిగించే వాళ్లే అవుతారు. తెలంగాణలో నీళ్లు, నియమకాలు, నిధులు కోస్తాంధ్ర వలసవాద పాలకులు కొల్లగొట్టారు. ఆ కొల్లగొట్టిన దాంట్లో పీడిత కులాల్లో ఉన్న పాలకవర్గాల వారు లేరు అని అనటం అవివేకం అవుతుంది. ఒక్క మాటలో తెలంగాణ పీడిత ప్రజలపై ఆంధ్ర వలసవాద పెత్తందారి పాలక దోపిడిదారులే ఆధిపత్యం, వివక్షత, దోపిడీ కొనసాగించారు. అందుకోసమే తెలంగాణ పీడిత వర్గాలు మూకుమ్మడిగా పాల్గొని ఈ తెలంగాణను సాధించుకున్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లిపాక రాజేష్ తెలుగు దిన పత్రిక





## స్నేహితుడికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటిన తోటి స్నేహితులు

**1991-–1992 బ్యాచ్ పూర్వ విద్యార్థులు**

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

స్నేహితుడికి కష్టకాలంలో అండగా నిలిచి తోటి స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు. పెద్దమందడి మండలం వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 19911992 బ్యాచ్ కు చెందిన శంకర్ రావు కు అకస్మాత్తుగా పక్షవాతం రావడం జరిగింది. పక్షవాతంతో బాధ పడుతున్న తమ స్నేహితుడి గురించి తెలుసుకొని పదవ తరగతి కలిసి చదువుకున్న తోటి స్నేహితులందరూ కలిసి 15000/ పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, మానవత్వాన్ని చాటుకున్నారు. తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం ఉందని నిరూపించారు. శంకర్ రావు కు పక్షవాతం రావడం చాలా బాధాకరమని, ఇలాంటి కష్టకాలంలో స్నేహితునికి అండగా ఉంటామని తెలిపారు. ఆపద కాలంలో మేమున్నామని స్నేహితుడికి తోటి స్నేహితులు భరోసానిచ్చారు. శంకర్ రావు త్వరగా కోలుకోవాలని, తోటి స్నేహితులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రఘు వర్ధన్ రెడ్డి, శాంతయ్య, శంకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నందమూరి బాలకృష్ణ జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించిన అభిమానులు

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

స్థానిక సత్తుపల్లి పట్టణం లో నటసింహం పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా పట్టణం లో బస్టాండ్ రింగ్ సెంటర్ నందు నందమూరి యువసేన అధ్వర్యం లో కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల, పట్టణ నందమూరి అభిమానులు పాల్గొనడం జరిగినది.

## విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడం సిగ్గుమాలిన చర్య..

- **పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం శాపంగా మారింది.**
- **జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్.**

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభ్యాసం మేనిఫెస్టో బోకస్ తెలంగాణలో విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాడిస్ట్ చర్యలు మానుకోవాలి ప్రస్తుతం 1150 ఉన్న ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం 1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం 1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు . ఈ సందర్భంగా టేక్మాల్ మండల కేంద్రంలో మంగళవారం పత్రిక విలేకరులతో జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్ మాట్లాడుతు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి విద్యార్థులకు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా భరోసా కార్డు ఐదు లక్షలు ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. పేద విద్యార్థులకు చదువుకునే అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు ఇంటర్ పాస్ అయిన వారికి 25000 డిగ్రీలు పాస్ 2500 పోస్ట్ గ్రాడ్యుయేట్ ₹1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పి పంగనామాలు పెట్టిన రేవంత్ సర్కార్ అని అన్నారు. పెంచిన బస్సు పాస్ చార్జీలు వెంటనే విరమించుకోవాలి లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ పక్షాన విద్యార్థులకు మద్దతుగా విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేస్తామని జిల్లా బీఆర్ఎస్ యువత కార్యదర్శి భాస్కర్ హెచ్చరించారు.

## క్లినికల్ శిక్షణ కొరకు జూన్ 21లోగా దరఖాస్తు చేసుకోవాలి..

- **జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి, జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూన్ 21లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



నూతన చట్టం భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం చింతకాని మండలం వందనం గ్రామ, గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రెవెన్యూ సదస్సులో నిర్వహిస్తున్న రిజిస్టర్ల ను పరిశీలించి ఎటువంటి భూ సమస్యలు అధికంగా వస్తున్నాయి వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాదా బైనామా కేసులను హై కోర్టు నుంచి అనుమతి రాగానే నిబంధనల ప్రకారం కబ్జాలో ఎవరు ఉన్నారో విచారించి, అర్హుల పేరిట పట్టాలు అందిస్తామని తెలియ జేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఆర్.ఎస్.ఆర్. సమస్యలను విస్తీర్ణం ఉంటే సర్వే చేసి పరిష్కరించాల్సి ఉంటుందని, భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో అందించే భూ హక్కుల పట్ల ఏదైనా అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ కోర్టుల్లో ఉచితంగా అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని కలెక్టర్ దరఖాస్తుదారులకు తెలిపారు.

ప్రతి భూ సమస్యకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని దరఖాస్తుదారులకు భరోసా కల్పించాలని అన్నారు. అసైన్మెంట్ భూముల కొనుగోలు చేసింది పేదలు ఉంటే పట్టాలు జారీ చేస్తామని, లేని పక్షంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం త్వరలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి పేదలకు భూముల పంపిణీకి సిద్ధపడుతోందని అన్నారు. భూములకు దారి సమస్య ఉందని ఒక దరఖాస్తుదారుడు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, రెవెన్యూ కోర్టులో ఆర్డర్ పాస్ చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సర్వే వేగవంతంగా చేసేందుకు ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ అందించి లైసెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు, ప్రస్తుతం సర్వేయర్లకు శిక్షణ అందిస్తున్నామని, త్వరలోనే వీరికి లైసెన్సులు అందించి సర్వే చేస్తామని అన్నారు.

ప్రతి మండల కేంద్రంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేసి అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నామని, మండలాల్లో ఏర్పాటు చేసిన తర్వాత పెద్ద గ్రామాల్లో కూడా గ్రంథాలయాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రెగ్యులర్ గా వచ్చి సలహాలు సూచనలు ఇస్తున్నారా, ఏం పంటలు సాగు చేస్తున్నారు వంటి వివరాలు రైతుల దగ్గర నుంచి కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు, నాణ్యమైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ఒక సంవత్సరం పిల్లలను ప్రభుత్వ బడులకు పంపి, పిల్లలలో వచ్చే మంచి మార్పులను గమనించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట చింతకాని మండల తహసిల్దార్ కే. అనంత రాజు, పంచాయతీ కార్యదర్శి కె. శ్రీనివాస్, రైతులు, గ్రామస్తులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలి....

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**





మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలని, పారదర్శకంగా ఇసుక రవాణా జరగాలని, ఎటువంటి అక్రమాలు జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా సంఘాలపై ఉన్న నమ్మకంతో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఇసుక పాయింట్ ఏర్పాటు చేసామని, ఇక్కడ ఎటువంటి అవకతవకలు అక్రమాలు జరగడానికి వీలు లేదని అన్నారు. కూపన్ ఆధారంగా మాత్రమే ఇసుక పాయింట్ నుంచి ఇసుక తరలింపు జరగాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని ట్రిప్పులు ఇసుక పోతుంది, ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తున్నారా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు.

ఇసుక కూపన్ లను, చెరువు వద్ద లోడ్ అవుతున్న ట్రాక్టర్ వద్ద ఉన్న కూపన్ ను కలెక్టర్ పరిశీలించారు. లోడింగ్ కు ఎంత డబ్బు ఖర్చు అవుతున్నది అడిగి తెలుసుకున్నారు. జేసిబి లను అనుమతించడానికి వీలు లేదని అన్నారు. ఇసుక పాయింటు వద్ద 10 రోజుల్లో చెక్ పోస్ట్ వంటిది మహిళలు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు.

ఇసుక పాయింట్ వద్ద త్రాగుబోతుల సమస్య ఎక్కడ వచ్చినా వెంటనే తహసిల్దార్, పోలీసుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇసుక పాయింట్ నిర్వహణ బాధ్యతలను మహిళా సమాఖ్య లకు అప్పగించడం జరుగుతుందని అన్నారు.

స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ వంటి వినూత్న వ్యాపార యూనిట్లు మహిళా సంఘాల ద్వారా జిల్లాలో మరిన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. చిన్న మండవ గ్రామంలో జరుగుతున్న ప్రయత్నం నివేదిక వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కూడా మహిళా సంఘాల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణ అవకాశాలు పరిశీలించాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దారు కె. అనంతరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, సింధు గ్రామ సమాఖ్య సభ్యులు బేబీ రాణి, లక్ష్మి, ఇందిరా, భాగ్యలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది

- **జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



టీ. పీ. సీ. సీ. నూతన ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య ముదిరాజ్ ను రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఘనంగా సన్మానించారు.వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య కు ఇటీవల ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ కమిటీలను ప్రకటించారు అందులో భాగంగా నందిమల్ల యాదయ్యకు కాంగ్రెస్ పార్టీ టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.నందిమల్ల యాదయ్య ముదిరాజ్ ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా.. చిన్నారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని యాదయ్య ముదిరాజ్ కు సూచించారు. అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని చిన్నారెడ్డి గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్,శ్రీరంగాపురం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్,శ్రీరంగాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్,సీనియర్ నాయకులు నందిమల్ల రాము,అబ్దుల్లా,సహదేవుడు,బాలరాజ్ ,భాస్కర్, ద్వార పోగు విజయ్ ,ఎల్లస్వామి,విజయ్ గౌడ్,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ను బద్నామ్ చేయాలనే కాళేశ్వరం పై కమిషన్ల పేరిట విచారణ

- **ఇదివరకే కాళేశ్వరం గొప్ప ప్రాజెక్టు అని పొగిడిన సుప్రీం కోర్ట్**
- **మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ రాజయ్య**

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**



స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో విలేకరులతో సమావేశమైన మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ప్రజాప్రతినిధి తాటికొండ రాజయ్య, ఇందిరమ్మ గృహాల పంపిణీ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తీవ్రంగా విమర్శించారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాకు మంజూరైన 4219 ఇండ్లలో, జనగాం జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు కలిపి 726 ఇండ్లు వచ్చినట్టు ఆయన తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి దాదాపు 240 ఇండ్లు కేటాయించినప్పటికీ, వాటి పంపిణీలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, అనుచరులకే ప్రాధాన్యత ఇచ్చి ఇతరులకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే ఇందిరమ్మ గృహాల పంపిణీలో జరిగిన అన్యాయాలపై గాంధీభవన్లో, పోలీసు స్టేషన్లో ఫిర్యాదులు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

ఇల్లు మంజూరైనవారు నిర్మాణానికి భయపడే స్థితిలో ఉన్నారని, నిర్మాణానంతరం మంజూరైన డబ్బులు ప్రభుత్వం ఇస్తుందా లేదా అనే అనిశ్చితి వల్ల ప్రజలు ముందుకు రావడం లేదని తెలిపారు. ఇల్లు మంజూరైన వారందరికీ మొదట విడతగా ఒక్కొక్కరి ఖాతాలో ఒక లక్ష యాభై వేల రూపాయలు జమ చేయాలని ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

తాను ప్రజాప్రతినిధిగా ఉన్న పదమూడు సంవత్సరాల కాలంలో, నియోజకవర్గంలోని 23 వేల మందికి ఇళ్లు మంజూరు చేశానని వివరించారు. తాను చేసిన అభివృద్ధి వాస్తవాలను ఎవరైనా ప్రజల ముందే పరిశీలించాలని సవాలు చేశారు. తనకన్నా ఎక్కువ అభివృద్ధి చేసి ఉంటే తాను రాజకీయాలనుంచి తప్పుకుంటానని, లేకపోతే ప్రస్తుత ప్రజాప్రతినిధి పదవికి రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షానికి సవాల్ విసిరారు.

కాలేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న విమర్శలను ఖండించిన రాజయ్య, సుప్రీంన్యాయస్థానం ఈ ప్రాజెక్టును ప్రశంసించిందని, అయినా రాజకీయ ప్రయోజనాల కోసం దానిపై దోషారోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రాజెక్టుపై వచ్చిన అన్ని ప్రశ్నలకు ఇప్పటికే హరీశ్ రావు సమాధానాలు ఇచ్చారని, నేడు కెసిఆర్ స్వయంగా విచారణకు హాజరై సమాధానాలు ఇచ్చి నిజానిజాలను వెల్లడిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఆదాయ పెంపు మార్గాలను మహిళలు అన్వేషించాలి..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఆదాయ పెంపు మార్గాలను మహిళలు అన్వేషించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం చింతకాని మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్త్రీ టీ స్టాల్ షాపు ను పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్త్రీ టీ షాప్ దగ్గర కాఫీ త్రాగి డబ్బులను ఫోన్ పే ద్వారా కలెక్టర్ చెల్లించారు.

వ్యాపారం ఎదుగుదలకు వినూత్న పద్దతులు ఆలోచించుకోవాలని కలెక్టర్ సూచించారు. సిటిజన్ సర్వీసెస్ పై శిక్షణ తీసుకొని షీ రాక్స్ సెంటర్ కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. సీజన్ కు అనుగుణంగా స్నాక్స్ అందుబాటులో పెట్టి విక్రయించాలని అన్నారు. వ్యాపారం విస్తరించేందుకు అవసరమైన సహాయ, సహకారాలు ప్రభుత్వం






తరపు నుండి పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు.

మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేస్తే ఎలా నడుస్తుందో పరిశీలించాలని అన్నారు. చింతకాని మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం నిర్మాణ పెండింగ్ పనులకు 5 లక్షలు అవుతుందని కోరగా జిల్లా కలెక్టర్ వెంటనే 5 లక్షల చెక్ ను ఎంపీడీవోకు అందిస్తూ నెల రోజుల లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

చింతకాని స్త్రీ శక్తి భవనంలో ముందస్తుగా కనీస అవసరాలతో భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు రెగ్యులర్ గా సమావేశం అవుతూ చర్చలు జరిపి ఆదాయ సంపాదన మార్గాలు అన్వేషించాలని, మహిళా మార్ట్, షి రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్ మహిళల నుంచి వచ్చిన ఆలోచనల ప్రకారం ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా మార్ట్ లో ఎటువంటి పదార్ధాలు విక్రయించాలో జిల్లా మహిళా సమాఖ్యలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మార్పులు తీసుకుని వచ్చామని, తనకు ఒక సంవత్సరం గడువు ఇచ్చి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం ఎలా అందుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రసవాల సమయంలో అనవసరంగా సిజేరియన్ ఆపరేషన్ లు జరుగుతున్నా యని, మహిళా సమాఖ్య సమావేశాల్లో ఇటువంటి అంశాలను చర్చించి సాధారణ ప్రసవాల వల్ల కలిగే లాభాలు వివరించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఏక రూప దుస్తుల కుట్టు డబ్బులు చివరి మహిళకు అందించాలని అన్నారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట చింతకాని మండల తహసీల్దారు అనంత రాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, స్త్రీ టీ షాప్ నిర్వాహకురాలు కె. భవాని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# ఎవరిపైనా విరోధాలు లేకుండా జీవించిన గొప్ప గుణశీలి

- **హన్మంతరావు లేని లోటు తీరదని**
- **హన్మంతరావు సంతాప సభలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హన్మకొండ జిల్లాలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన దేశినేని అచ్యుత్ తండ్రి దేశినేని హనుమంతరావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ నేపథ్యంలో రాంపూర్‌లోని వినాయక కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన సంతాప సభ మరియు దశదిన కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, టెస్కాబ్ అధ్యక్షుడు మార్నేని రవీందర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం సంతాప సభలో మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు, "హనుమంతరావుతో నాకు అధికారిగా పనిచేసిన కాలంలో సన్నిహిత పరిచయం ఉంది. ఆయన అందరితో కలిసి మెలిసి మెలుగుతున్న మంచి వ్యక్తి. ఎవరిపైనా విరోధాలు లేకుండా జీవించిన గొప్ప గుణశీలి. ఆయన లేని లోటు తీరదని" పేర్కొన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆయన, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, బంధువులు, గ్రామస్థులు తదితరులు హాజరయ్యారు.

# హనుమంతరావు తమ కుటుంబానికి ఎంతో ఆప్తుడు

- **ఆయన మరణం మాకు వ్యక్తిగతంగా తట్టుకోలేని లోటు**
- **హన్మంతరావు సంతాపసభలో ఎంపీ కడియం కావ్య**

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ(రాంపూర్)లోని వినాయక కన్వెన్షన్ హాల్‌లో సీనియర్ నాయకుడు దేశినేని హనుమంతరావు స్మృతి సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొని, దేశినేని హనుమంతరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమెతో పాటు శాసన సభ్యులు కడియం శ్రీహరి, కెఆర్ నాగరాజు,



రేవూరి ప్రకాశ్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ, హనుమంతరావు తమ కుటుంబానికి ఎంతో ఆప్తుడు అని, ఆయన మరణం వారు వ్యక్తిగతంగా తట్టుకోలేని లోటుగా భావిస్తున్నట్లు చెప్పారు. తన తండ్రి కడియం శ్రీహరికి ఆయన తమ్ముడితో సమానమని, ఆయనలో ఉన్న మనోధైర్యం గొప్పదని కొనియాడారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నప్పటికీ ఎప్పుడూ ధైర్యాన్ని కోల్పోలేదని గుర్తు చేశారు. హనుమంతరావు కుమారుడు అచ్యుత్‌ను తానూ సోదరుడిగా భావిస్తున్నానని, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎంపీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, టెస్కాబ్ అధ్యక్షుడు మార్నేని రవీందర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, బంధువులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌లో గర్భిణికి అవసరమైన రక్తాన్ని అందించిన యువకుడు

ఆసిఫాబాద్,తెలంగాణ ముచ్చట్లు: కొమురం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని బ్రాహ్మణవాడకు చెందిన రూప అనే గర్భిణి తీవ్ర రక్తహీనతతో ఆసిఫాబాద్ శ్రీనివాస్ ప్రసూతి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు అత్యవసరంగా బి పాజిటివ్ గ్రూపు రక్తం అవసరమైంది.

ఈ విషయాన్ని తెలుసుకున్న తారకరామ నగర్‌కు చెందిన నామెవార్ ప్రశాంత్ వెంటనే స్పందించి ఆసిఫాబాద్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశాడు. అతని ఈ చర్య గర్భిణి ఆరోగ్యానికి ఉపయోగపడినట్లు వైద్యులు



తెలిపారు."రక్త దానం చేద్దాం, ప్రాణదాతలవుదాం" అనే నినాదంతో సేవా కార్యక్రమాలు చేస్తున్న మాడిశెట్టి ప్రశాంత్ ఈ సమాచారంను పంచుకున్నారు.

# టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నూతి సత్యనారాయణ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన వేల్పులు మురళి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వైరాకు చెందిన నూతి సత్యనారాయణ ఎంపిక కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వేల్పుల మురళి హర్షం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీలో ఎప్పటినుండో క్రియాశీలకంగా పనిచేస్తున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నూతి సత్యనారాయణకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు బట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడుగా కొనసాగుతున్న నూతి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించినందుకు దళిత సంఘ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ ఆదేశాలతో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తున్నారని వేల్పుల మురళి విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి క్యాబినెట్లో మాదిగలకు అత్యంత



ప్రాధాన్యం ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మల్లికార్జున కార్గే రాహుల్ గాంధీ సోనియా గాంధీ కి ప్రత్యేకంగా ఖమ్మం జిల్లా మాదిగల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఎందుకంటే మాదిగలకు అడ్లూరి లక్ష్మణుకు మంత్రి పదవి రావడం పట్ల జిల్లాలో రాష్ట్రంలో మాదిగలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉండాలని పార్టీని పంచాయతీ ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో మాదిగల సత్తా చూపించి అధికారం లోకి గ్రామ మండల జిల్లా స్థాయిలో కైవసం చేసుకోవాలని పార్టీని గెలిపించుకోవాలని అన్నారు

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన చిల్పూర్ కాంగ్రెస్ యువ నేత శాగంటి మణి

**చిల్పూర్,తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్‌లోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంని చిల్పూర్ మండల యువజన కాంగ్రెస్ నాయకుడు శాగంటి మణి మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గాల స్థితిగతులు, వారికి అందాల్సిన హక్కులు, అవకాశాలపై చర్చ జరిగినట్లు సమాచారం.రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సి యువతకు అధిక ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా ప్రీతంను కోరినట్లు మణి తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ పిసిసి కార్యదర్శి దబ్బట రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాజేష్ ఖన్నా, ఆరూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులకు త్వరిత పరిష్కారం చేపట్టాలి

**హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను సమయానుకూలంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు.

మండలాలవారీగా నిర్వహిస్తున్న భూభారతి సదస్సుల పురోగతిపై రెవెన్యూ విభాగాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని, సంబంధిత రికార్డులను సమగ్రముగా నిర్వహించాలని తెలిపారు.

సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను భూభారతి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సాదా బైనామాల దరఖాస్తుల విషయంలో పూర్తి వివరాలు



సేకరించి ముందస్తుగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరిష్కార ప్రక్రియ వేగవంతం కావలసిన అవసరం ఉందని, ఇందుకోసం తగినంత సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి దరఖాస్తును భద్రంగా భద్రపరచడంతో పాటు దరఖాస్తుదారులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు పంపించాలన్నారు. వచ్చిన దరఖాస్తులను కేటగిరీలుగా వర్గీకరించి, వాటి పరిష్కారానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, భూమి కొలతలు శాఖ అధికారి శ్రీనివాసులు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

- **నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**
- **బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి డిమాండ్**

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలో దారుణమైన అక్రమాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు బడుగు, బలహీన వర్గాలకు ఉచితంగా కేటాయించాలని ఉండగా, ఎక్కువ సంఖ్యలో పాఠశాలలు ఈ నిబంధనను పాటించడంలేదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజుల విషయమై జీవో నంబరు 42 ఉన్నా, తల్లిదండ్రుల అభిప్రాయాలు లేకుండా యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా భారీగా ఫీజులు పెంచుతూ ప్రజలను కఠిన పరిస్థితుల్లోకి నెట్టిపెడుతున్నాయని విమర్శించారు.



పాఠశాలలో ఐఐటి, ఎంసెట్ తరగతుల పేరిట తారీఖీలు వసూలు చేయడం, పుస్తకాలను అమ్మడం వంటి నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతున్న కార్యకలాపాలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, ఫైర్ సేఫ్టీ లేకుండానే కొత్తగా పాఠశాలలకు అనుమతులు మంజూరు చేస్తున్న విద్యాశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా శాఖకు చెందిన స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు.

విధిగా వ్యవహరించాల్సిన అధికారులే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతుండడం దురదృష్టకరమని, నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై శాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలని లకావత్ చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు బోంకూరి మహేష్, మాచర్ల మురళి కృష్ణ, జోగు వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# పిల్లల ఆట హక్కును హరిస్తున్నామా !




ఆటలు పిల్లల జన్మహక్కు. బాల్యం ఆటలకు నెలవు. ఆటల్లో ఆనందాన్ని పొందడం చిన్నారులకు ఇష్టమైన ఏకైక దినచర్య. పిల్లలు, పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు, యువత తప్పక ఆటలకు కొంత సమయాన్ని కేటాయించాలి. ఆటలతో అనేక ప్రత్యక్ష ప్రయోజనాలు ఉన్నాయి. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి ఆటలు దోహదపడతాయి. చిన్నారుల్లో సృజనశీలత పెంచడం, సామాజిక నైపుణ్యాలను వృద్ధి చేయడం, ప్రపంచ పోకడల గూర్చి అవగాహన పరుచుకోవడం ఆటలతో సుసాధ్యం అవుతుంది. ఆటల ద్వారా పిల్లలు తమ బావోద్వేగాలను వ్యక్తం చేయడం, నిలకడను అలవర్చుకోవడం, కొత్త విషయాలను నేర్చుకోవడం, అమిత సంతోషాలను పొందడం జరుగుతుంది. ఆటలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లల్ని ఆల్‌రౌండర్లుగా తీర్చిదిద్దడంతో పాటు వారి ఉజ్వల భవితకు గట్టి పునాదులు వేయడం, ఆత్మవిశ్వాసంతో కూడిన బాధ్యతగల పౌరులుగా తయారు చేయడానికి తల్లిదండ్రులు, సంరక్షకులు, ఉపాధ్యాయులు, విద్యాలయ యాజమాన్యాలు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆటలు ఒక వినోదాన్ని అందించే వేదికలు మాత్రమే కాదని, అన్ని వర్గాల, వయస్సుల వారికి ఆటలు ఒక సార్వత్రిక భాషగా జాతీయతాభావం, సాంస్కృతిక వికాసం, సామాజికఆర్థిక ప్రగతి ముడిపడి ఉంటాయి. పిల్లలకు ఆటల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస చొరవతో ఆటల ప్రయోజనాలను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సంరక్షకులు, విద్యాలయ యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, పౌర సమాజానికి వివరించడానికి ప్రతి ఏట 11 జూన్ రోజున ''అంతర్జాతీయ ఆటల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ప్లే)'' పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాతీయ ఆటల దినం ఇతివృత్తంగా ''ఆటలను ఎంచుకొండి ప్రతి రోజు (చూజ్ టు ప్లే ఎవ్రీ డే)'' అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. పిల్లలకు చేరువగా ఆటలు తీసుకురావడానికి ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు, పౌర సమాజం కూడా ప్రాధాన్యతాక్రమంలో చొరవ చూపాలి. ఆటల సంస్కృతిని కాపాడడం, ప్రోత్సహించడం, అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని తెలుసుకోవాలి. నేర్చుకోవడానికి ఓ శక్తివంతమైన వేదిక ఆట స్థలం మాత్రమే. ఆటలతో పిల్లల్లో మేధో, సామాజిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక, మానసిక, శారీరక అభివృద్ధి జరుగుతుంది. ఆటల ద్వారా జట్టుతో కలిసి పని చేయడం (టీమ్ స్పిరిట్), క్రీడా స్ఫూర్తి పెంపొందించబడడం, నాయకత్వ లక్షణాలు పెరగడం, నిలకడను నేర్చుకోవడం, సామాజిక సవాళ్లను ఎదుర్కోవడం, ఓటమిని ఆకళింపు చేసుకోవడం, భయాన్ని జయించడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ఊహాశక్తి, సృజనశీలత, ఆవిష్కరణ ద్వారాలు తెరుచుకుంటాయి. ఆటల ద్వారా పాఠాలు సులభంగా అర్థం కావడం, సమగ్ర శ్రేయస్సు ఒనగూడడం, ఆశావహ దృక్పథం పెరగడం జరుగుతుంది. ఆటలు పిల్లల్లో మానసిక ఉత్సాహాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, సంక్షోభాలు, విపత్తుల సమయంలో పిల్లల పరిస్థితులు దుర్భరంగా ఉంటాయి. ఇలాంటి సమయాల్లో పిల్లల్ని సంతోష పెట్టడానికి ఆటలు మాత్రమే సరైన సాధనాలుగా పని చేస్తాయి. నేటి విద్యావిధానంలో ర్యాంకులు, మార్కులు, గ్రేడ్ల వరదల్లో తల్లిదండ్రులు కూడా కొట్టుకుపోతున్నారు. పిల్లలు ఆడు కావడానికి తల్లిదండ్రులు సరైన సమయం కూడా ఇవ్వడం లేదు. ప్రపంచవ్యాప్తంగా 78 శాతం మంది పేరెంట్స్ ఆటలు అవసరమని భావించడంతో లేదని, 73 శాతం మంది పిల్లలు తమ తల్లితండ్రులు అనుమతించడం లేదని తెలపడం విచారకరం. పేదరికం, అవిద్య, సంక్షోభాలు, విపత్తులు, వివక్ష లాంటి అంశాలు పిల్లలను ఆటలకు దూరం చేస్తున్నాయి. ఆటల రూపంలో పాఠాలు నేర్పడం ఓ మహోన్నత బోధన పద్దతి అని నేడు ప్లే స్కూల్స్ పేరుతో పాఠశాలలు వెలుస్తున్నాయి. ఆటల ఆధార బోధనలు పిల్లలకు సంతోషాలతో కూడిన చక్కటి, సులభమైన అవగాహనను కల్పిస్తున్నాయి. ఆటల ద్వారా పిల్లలకు ఓపిక, సహనం, సామాజిక సమ్మిళిత భావనలు, సంక్షోభాల నివారణ, శాంతి స్థాపన లాంటివి ఒనగూడుతాయి. పిల్లలు ఆడుకోకవం వారి కనీస మానవ హక్కు. అలాంటి ఆడుకునే హక్కును హననం చేస్తే పిల్లల ఉజ్వల భవితకు తీవ్ర విఘాతం కలుగుతుంది. పిల్లల జీవితంలో ఆటలు ఓ చక్కటి ప్రవర్తనకు మార్గం చూపుతాయి. ప్రపంచ పోకడలను ఆకళింపు చేసుకోవడం, విశ్వ రహస్యాలను ఆవిష్కరించుకోవడం, తమ లక్ష్యాలు ధైర్యంగా చేరుకోవడం, చక్కటి సంభాషణాచాతుర్యాన్ని అలవర్చుకోవడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, పరిపూర్ణ వ్యక్తులుగా ఎదగడం లాంటి ప్రయోజనాలు కలిగిన ఆటలను ఆడడానికి పిల్లలను ప్రోత్సహిద్దాం, వయస్సును మరిచి పిల్లలుగా మారుతూ వారితో కలిసి ఆటలు ఆడదాం. ఆటలు ఆనందాన్ని పంచే దివ్య సాధనాలని, అమూల్యమైన సంతోషాలను బహుకరించే వేదికలు ఆటలు మాత్రమే అని తెలుసుకుందాం, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఆటలతో పునాదులు వేద్దాం.

# ప్రచారకాండ కాదు పార్లమెంటు ద్వారానే స్పందన

'నా నరాల్లో రక్తం కాదు, సింధూరం ప్రవహిస్తోంది' ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రచార హంగామా ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఎంచుకున్న తన తరహా మాటలివి. దేశం ఎదుర్కొంటున్న తీవ్ర సవాలు ముందుకొచ్చి నిల్చున్న తరుణంలో ఆయనగానీ ఆయన ప్రభుత్వంగానీ అంతకన్నా ఏం చేయగలుగుతుంది? ఈ సర్కారుకు ఎప్పుడూ ఏ సమయంలోనూ పారదర్శకత, అంతరావలోకనతో సంబంధం లేదు. ప్రధాన మంత్రిని కేంద్ర విగ్రహంగా నిలబెట్టడం చుట్టూనే మోడీ ప్రభుత్వ విదేశాంగ విధానం ఆధారపడిరది. ఏకీకృత దౌత్యనీతిని అమలు చేయడం కన్నా ఒక విధమైన వ్యక్తి ఆరాధాన పెంచడమే పనిగా పెట్టుకుంది. విదేశాంగ విధానానికి మోడీ విగ్రహాన్ని అగ్రభాగంలో వుంచడమే ప్రధానంగా చేసుకోవడంతో సంప్రదాయకమైన విదేశాంగ విధానంలోని విజ్ఞత తలకిందు లైంది. వ్యవస్థిత దౌత్య సంప్రదాయాలు తలకిందులై పోయాయి. చారిత్రకంగా భారతదేశ విదేశాంగ విధానం దాని అంతర్గత పునాదులపై ఆధారపడి రూపొందింది. సజీవమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సమాఖ్య విధానంతో నడిచే వైవిధ్యం, సామాజిక ఆర్థిక న్యాయాలకు కట్టుబాటు సూత్రాల దృఢత్వంపై ఆధారపడిరది. ప్రపంచ దేశాలలో భారతదేశ ప్రతిష్ట పెరగడానికి ఈ సూత్రాలు గట్టి ప్రాతిపదికగా పనిచేశాయి. బహుళత్వంతో కూడిన ఒక దేశపు సమాన పౌరసత్వంపై ఆధారపడిన భిన్నత్వంలో ఏకత్వం భారత రిపబ్లిక్‌కు విలక్షణమైన సంకేతంగా వుంటూ వచ్చింది.

ఈ వారసత్వం దెబ్బతినిపోవడమే ఇప్పటి విషాదం. క్రమబద్ధమైన సూత్రాలపై ఆధారపడిన విదేశాంగ విధానం స్థానంలో వ్యక్తి కేంద్రకంగా వ్యక్తిగత ఇమేజి ప్రాతిపదికగా నడిచే దౌత్యనీతి ఆక్రమించింది. అయితే ఈ విధానం నిలిచేది కాదు. ప్రత్యేకించి ఇండియా వంటి దేశానికి. దశాబ్దాల పాటుసాగిన సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ స్వాతంత్ర పోరాటంతో ఈ దేశానికి అంతర్జాతీయ ప్రతిష్ట ఏర్పడిరది. ఆ క్రమంలో అది లౌకిక ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా రూపు దాల్చింది. ఈ వారసత్వం నుంచి దూరం కావడం అనేది ఆరెస్సెస్ డీఎన్‌ఏ లోనే వున్న లక్షణం. పహల్గాం హత్యాకాండ నేపథ్యంలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో ప్రభుత్వం ఎట్టకేలకు 'నిఘా లొసుగులు' వున్నాయని ఒప్పుకోక తప్పలేదు. అయితే ఈ ఒప్పుకోలు చాలా ఆలస్యంగా అరకొరగానే జరిగింది. ఇప్పటికీ ప్రభుత్వం ఈ లొసుగులు ఎలాంటివో ఎంత విస్తృతంగా వున్నాయో మాత్రం స్పష్టీకరించలేదు. వైమానిక దళ ప్రధానాధికారి అనిల్ చౌహాన్ సింగపూర్‌లో ఒక భద్రతా సదస్సు సందర్భంగా మాట్లాడుతూ నాలుగు రోజుల ఘర్షణలో యుద్ధ విమనాల నష్టపోయామని ఒప్పుకున్నారు. అయితే అంతకుమించి ఆయన మరేమీ చెప్పలేదు. అలాంటి అసంపూర్ణ వివరణలు, వైఫల్యం లోతుపాతులు పూర్తిగా వివరించ జాలవు. ప్రస్తుత సంక్షోభం రీత్యా మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల పాలన రికార్డుమరీ ముఖ్యంగా 370వ అధికరణం రద్దు తర్వాతఎలా వుందో విస్మరించలేము. 370వ అధికరణం తీసిపారేయడం, విలీన ఒప్పందంతో ముడిపడిన కీలక చారిత్రక సత్యాలను తోసిపుచ్చడం భారత యూనియన్‌లో జమ్ముకాశ్మీర్ కలసిపోయినప్పటి వారసత్వాన్ని దెబ్బతీశాయి. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో జమ్ముకాశ్మీర్ ప్రజలు ప్రత్యేకించి లోయవాసుల పాత్రను వమ్ము చేశాయి.

పహల్గాం తర్వాత ఇది మరింత కొట్టవచ్చినట్టు కనిపిస్తున్నది. ఈ హత్యాకాండకు వ్యతిరేకంగా లోయ పొడుగునా వున్న ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన తెల్పిన పరిస్థితులలో శక్తివంతమైన ఈ ప్రజా ఐక్యతను చాలా సానుకూల పరిణామంగా చూడవలసి వుండిరది. కాని ప్రభుత్వం ఆ వాస్తవాన్ని గుర్తించడం గానీ అభినందించడం గానీ జరగలేదు. అందుకు బదులుగా



కాశ్మీర్ ప్రజలనే ఈ దాడిలో ఇరికించేందుకు ప్రయత్నాలు జరిగాయి. దానివల్ల ప్రభుత్వ నిజమైన ఉద్దేశం ఏమిటో అసలైన సైద్ధాంతిక దృక్పథం ఏమిటో బహిర్గతమైంది. గతంలో ప్రభుత్వాలు రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య, లౌకిక సూత్రాలను నిలబెట్టేవిధంగా నిష్పక్షపాత వైఖరితో వ్యవహరిస్తే దాని స్థానంలో ప్రజలనూ అటూ ఇటూ రెండుగా విభజించే విధానం తెచ్చిపెట్టారు. టెర్రరిజంపై పోరాటం కేవలం సైనిక ఘర్షణగానే పరిమితం చేయడం కుదిరేపని కాదు. నిజంగా శాంతిని కోరుకుంటే విధాన స్పష్టత వుండాలి. జాతీయ సమైక్యతను పటిష్టం చేసే చర్యలలో అది ప్రతిబింబించాలి. విదేశాంగ విధానం, దౌత్యం వేర్వేరు ప్రయత్నాలు కాదు. దేశీయ విధానాల కొనసాగింపే అవీ. మతపరమైన సమీకరణ పెంచడమూ, ప్రజాస్వామిక హక్కులూ మైనార్టీల హక్కులను హరించడం గత పదకొండేళ్ల పరిణామాలు గమనిస్తే ప్రధానంగా వుంటున్న దాటవేయలేని వాస్తవం, ప్రత్యేకించి ఇప్పుడున్న పరస్పర సంబంధిత సమాచార చోదిత అంతర్జాతీయ సందర్భంలో అలా సాధ్యమయ్యేది కాదు.

పహల్గాం దాడి తర్వాత ముస్లింలపై 184 ముస్లిం వ్యతిరేక విద్వేష నేరాలు జరిగినట్టు పౌర బృందాలతో కూడిన ఒక నిజ నిర్ధారణ సంఘం నివేదించింది. మొత్తంగా ముస్లింలు ప్రత్యేకించి కాశ్మీరీలు లక్ష్యంగా ఈ నేరపూరత చర్యలు జరిగాయి. ఈ చర్యలు నిరాటంకంగా సాగుతూనే వున్నాయి. పహల్గాం హత్యాకాండకు సంబంధించి సాధికారికమైన ఆధార పత్రాల సేకరణ, ప్రభుత్వ ప్రేరిత ఉగ్రవాద బృందాల సీమారంత కార్యకలాపాల పథకాల వివరాలు జరక్కపోవడం అంతర్జాతీయ వేదికలపై భారత వాదనలను మరింత బలహీనం చేసింది. పాకిస్తాన్ ఉద్దేశాల విషయంలో దేశ ప్రజలు నిజమని భావించచ్చుగాని అంతర్జాతీయ సమాజాన్ని ఒప్పించాలంటే మరింత బలమైన పారదర్శక సాక్ష్యాధారాలు కావాలి. మాజీ సైనిక దళాల ప్రధానాధికారి జరనల్ మనోజ్ నిర్వాణే మాటల్లో అలాంటి అరుదైన ఒక స్పష్టత కనిపించింది. ''యుద్ధమేమీ కాల్పనిక కవిత కాదు. మీ బాలీవుడ్ సినిమాలా వుండదు. అది చాలా తీవ్రమైన వ్యవహారం. బుద్ధిహీనులు మనపై యుద్ధం రుద్దినా మనం దానిపై కేరింతలు కొట్టవలసింది లేదు'' అని ఆయన వ్యాఖ్యానించారు. శాంతియుత చర్చలకే ప్రాధాన్యత నిస్తూ యుద్ధానికి సిద్ధం కావాలన్నారు.

ఈ దౌత్యపరమైన ప్రయత్నాల విస్తరణలో భాగంగా వివిధ పార్టీలకు చెందిన 59 మంది ఎంపీల బృందాలు 32 దేశాలలో పర్యటిస్తున్నాయి. విదేశాలలో పార్లమెంటు సభ్యులకు, నిపుణలకు మేధావి బృందాలకు మీడియా ప్రతినిధులకు పహల్గాం సంఘటనపై భారత ప్రభుత్వ వైఖరిని తెలియజేయడం ఈ యాత్రల లక్ష్యం. అయితే ఇలా వెళ్లిన దేశాలలో భారత్ ఇరుగు పొరుగు దేశం ఒకటైనా లేదు. 'నా నరాల్లో రక్తం కాదు, సింధూరం ప్రవహిస్తోంది' అంటున్న ప్రధాని నరేంద్ర మోడీ మాటలతో సహా దేశంలో చెప్పుకుంటున్న దానికి ఈ దౌత్య యాత్రలు పూర్తి భిన్నమైన దిశలో నడుస్తున్నాయి. టెర్రరిస్టు వ్యతిరేక చర్యలే ఈ ప్రభుత్వ అతి గొప్ప విజయాలుగా చేస్తున్న ప్రకటనలూ ఇందుకు విరుద్ధంగానే వున్నాయి. అయితే ఆలస్యంగా మొదలైన ఈ దౌత్య యాత్రల ప్రయత్నం ఏ మేరకు జయప్రదమవుతుందో ఇప్పటికే తేలిపోయింది. పాకిస్తాన్ ఐఎంఎఫ్ దగ్గర పది వేల కోట్ల డాలర్లు, ప్రపంచ బ్యాంకు దగ్గర నాలుగు వేల కోట్ల డాలర్లు అప్పు తెచ్చుకోవడానికి ఎవరి నుంచి ఎలాంటి వ్యతిరేకతా లేకపోయింది. ఇజ్రాయిల్, ఆఫ్ఘనిస్థాన్ లోని తాలిబాన్ ప్రభుత్వం తప్ప మరే దేశమూ భారత వైఖరిని సమర్థించింది లేదు. వాస్తవాలను కప్పిపుచ్చడం వల్ల ఎవరికీ ప్రయోజనం వుండదు.

దశాబ్దాలుగా కొనసాగుతున్న సింధు జలాల ఒప్పందాన్ని హఠాత్తుగా తిరస్కరించడంతో ఈ పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. సరిహద్దులలోని నదుల నీళ్లను వాటి పైన కింద గల పరీవాహక ప్రాంతాల వినియోగ హక్కును గుర్తించడం అంతర్జాతీయ అంగీకృత సూత్రం. పరస్పరం కదుర్చుకున్న ఒక ఒప్పందం నుంచి ఏకపక్షంగా వైదొలగడం పట్ల ప్రపంచ దేశాల మద్దతు లభించడం కష్టం. ఆచరణలో చూస్తే భారత దేశానికి నదీ ప్రవాహాన్ని ఆపివుంచేందుకు అవసరమైన రిజర్వాయర్ సామర్థ్యం కూడా లేదు. ప్రభుత్వం నీటి ప్రవాహం వివరాలు ప్రచురించడం మానేసింది. అంటే దీనివల్ల వరదలో లేక కరువులో వస్తే పాకిస్తాన్ రైతులు, సామాన్య ప్రజలే అత్యధికంగా నష్టపోతారన్నమాట. వారు భారతీయులైనా పాకిస్తాన్ ప్రజలైనా టెర్రరిజంపై పోరాటం టెర్రరిస్టులపై జరగాలి గానీ ప్రజలపై కాదు. టెర్రరిస్టులను ఏకాకులను చేయాలి. మొత్తం ప్రజలపై పోరాటం ఎన్నటికీ సానుకూల ఫలితాలను ఇవ్వజాలదు. ఒక సమగ్రమైన సూత్రబద్ధమైన వ్యూహానికి మారుగా వ్యూహాత్మక చర్యలకు దిగడం వల్ల ప్రయోజనం లేదు. సరిగ్గా ఈ కారణం వల్లనే ప్రతిపక్షాలు ఈ సంక్షోభానికి సంబంధించిన అన్ని కోణాలు చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరపాలని కోరుతున్నాయి. అలాంటి ప్రత్యేక సమావేశమే వాతావరణంలో స్పష్టత తెచ్చేందుకు సరైన వేదిక అవుతుందని 16 ప్రతిపక్షాలు ప్రభుత్వానికి లేఖ రాశాయి. మన ముందున్న సవాళ్లను ఎదుర్కొనడానికి అతుకుల బొంత పరిష్కారాలు పనికిరావు. ప్రధాని మోడీని యుద్ధ కాలపు నేతగా చూపించే భారీ కటౌట్లు, బ్యానర్లు ఇప్పుడు కూడా దేశమంతటా దర్శనమిస్తు న్నాయి. ఈ విధంగా సాయుధ ఘర్షణను రాజకీయంగా ఉపయోగించుకోవడం గురించి ఎన్నికల సంఘంతో జరిపిన చర్చల సందర్భంలో మేము ఆందోళన వెలిబుచ్చాము. ఎన్నికల అవసరాల కోసం దేశంలో ప్రచారం చేసుకుంటే అది అంతర్జాతీమ వేదికలపై బెడిసికొట్టే ప్రమాదముంది. భారత ప్రభుత్వం యుద్ధోన్మాదంతో వ్యవహరించిందని భావించే అవకాశముంటుంది. డోనాల్డ్ ట్రంప్ జోక్యం లోగుట్టు ఏమిటనేదానిపై కూడా ప్రభుత్వం వివరణ ఇవ్వాల్సి వుంటుంది. అది మూడో పక్షం మధ్యవర్తిత్వమే అవుతుంది. ద్వైపాక్షిక అంశాలలో బయటివారి జోక్యం వుండరాదంటూ భారతదేశం సుదీర్ఘ కాలంగా అనుసరి స్తున్న ఏకాభిప్రాయానికి ఇది పూర్తి విరుద్ధమైన చర్య అవుతుంది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల కోసం ఒక గట్టి ప్రయత్నం వెనువెంటనే సూటిగా ప్రారంభం కావాలి. జమ్ము కాశ్మీర్‌కు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించడంతో పాటు రోజువారీ పాలన లోనూ ప్రజాస్వామ్య, లౌకిక సూత్రాలను మళ్లీ తీసుకురావాలి. ప్రస్తుత సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవడానికి అర్ధవంతమైన మార్గం అదొక్కటే అవుతుంది.

# న్యాయవ్యవస్థపై సడలుతున్న నమ్మకం



గత మార్చి నెలలో ఢల్లీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికార నివాసంలో భారీ స్థాయిలో కాలిపోయిన నోట్ల కట్టల ఉదంతం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ దృశ్యాలన్నీ ప్రముఖ టివి ఛానల్లలో ప్రసారమవ్వడమే కాకుండా అన్ని పత్రికలు పతాక శీర్షికన ఆ వార్తను ప్రచురించడంతో న్యాయ వ్యవస్థ విశ్వసనీయతపై నీలి నీడలు కమ్ముకున్నాయని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాక అపనమ్మకం కలిగించే ఇలాంటి సంఘటనల గురించి ప్రజలు పలు విధాలుగా చర్చించుకునేందుకు తావివ్వడంతో పాటు ఇలాంటి సంఘటనలు అన్ని వ్యవస్థల్ని అసంతృప్తికి గురిచేస్తాయని వారు వాపోతున్నారు. సగటు పౌరుని అనుమానాన్ని నివృత్తి చేయడం ద్వారా న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని కలిగించేందుకు కేంద్రం దిద్దుబాటు చర్యలకు పూనుకుంటోంది. దాని కోసం వడివడిగా అడుగులు వేస్తోంది. అందుబాటులో ఉన్న అన్ని అస్త్రాలను సంధించి జస్టిస్ వర్మను సాగనంపడానికి సిద్ధపడుతోంది. జస్టిస్ వర్మ ఇంట్లోకి ఆ నోట్లకట్టలు ఎలా వచ్చాయి? ఎవరిచ్చారు? అనే దానిపై విచారణ చేపట్టడానికి కోర్టులు అనుమతించలేదు. ఎఫ్ఐఆర్ చేయడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. సుప్రీం కోర్టు ఎలాంటి బహిరంగ ప్రకటన చేయనప్పటికీ సుప్రీం కోర్టుయే చొరవ తీసుకుని ఇన్ హౌస్ కమిటీ (%ష్ట్రశీబంవ షశీఎఎఱ్‌వవ%)ని వేసి విచారణ చేపట్టి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. వర్మకు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. సుప్రీం కోర్టు జస్టిస్ వర్మను ఢల్లీనుండి అలహాబాద్ కోర్టుకు బదిలీ చేసింది. ఆయన అలహాబాద్‌కు వస్తే బహిష్కరిస్తామని అక్కడి బార్ కౌన్సిల్ ప్రకటన చేసిన నేపథ్యంలో ఆయన రావడం రిపోర్టు చేయడం జరిగిపోయినప్పటికీ కేసులు అసైన్ చేయలేదు. అలా చేయడం న్యాయవ్యవస్థపై ప్రజల మనసులలో తొలుస్తున్న అనుమానాలకు సమాధానం కాదని పలువురు న్యాయకోవిదులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

ఇదే అంశంపై ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ కూడా రెండోసారి వ్యాఖ్యానించడం ఈ సంఘటన ఎంత ప్రాధాన్యతను సంతరించుకున్నదో అవగతమవుతున్నది. వ్యవస్థలను ప్రజలకు జవాబుదారీగా ఉంచాలనే ఉద్దేశంతోనే అభిశంసన తీర్మానం అనేది రాజ్యాంగంలో ప్రవేశపెట్టబడిరది. ఈ అభిశంసన అనేది హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తుల పారదర్శకతపై అనుమానాలు, విమర్శలు, ఆరోపణలు తలెత్తినప్పుడు వారిని తొలగించేందుకు చేపట్టే ప్రక్రియ. ఇది చట్టపరంగా పార్లమెంటుకు ఉన్న ప్రత్యేకమైన వెసులుబాటు. ఈ ప్రక్రియను జడ్జెస్ ఎంక్వయిరీ యాక్ట్ 1968 ద్వారా చేపడతారు. లోక్‌సభలో అయితే కనీసం 100 మంది, రాజ్యసభ అయితే 50 మంది సభ్యులు ఈ తీర్మానం మీద సంతకం చేయాలి. రాజ్యసభ చైర్మన్ లేదా లోక్‌సభ స్పీకర్ చేత నియమించబడ్డ విచారణ కమిటీ ద్వారా నివేదిక ఇవ్వబడుతుంది.

ఆ నివేదిక ద్వారా న్యాయమూర్తి దోషిగా తేలితే దానిని పార్లమెంటు ఉభయ సభలలో ప్రవేశపెట్టబడి మూడిరట రెండోవంతు మెజారిటీతో ఆమోదించబడితే రాష్ట్రపతి సదరు న్యాయమూర్తిని తొలగిస్తారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఆ మెజారిటీ సాధించడం అధికార పక్షానికి పెద్ద కష్టమేమీ కాదని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. విపక్షాలపై ఆధారపడకుండానే అభిశంసన ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉన్నప్పటికీ వర్మ తీరును విపక్షాలు సైతం తప్పు పడుతుండడంతో అభిశంసనకు మరింత బలం చేకూరడం తథ్యమని విమర్శకులు సైతం విశ్లేషిస్తున్నారు. యశ్వంత్ వర్మ కేసు విషయంలో సుప్రీం కోర్టు నియమించిన ఇన్ హౌస్ కమిటీ నివేదికలో భారీ మొత్తంలో కాలిపోయిన నోట్ల కట్టల ఆధారాన్ని బలంగా పేర్కొనడంతో అభిశంసనకు మరింత మద్దతు పెరగడం ఖాయమని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటివరకు అభిశంసన ప్రక్రియలు చాలా అరుదుగానే జరిగాయి. 1991లో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ వి రామస్వామిపై ఆర్థిక అవకతవకల ఆరోపణలతో లోక్‌సభలో 108 మంది సభ్యులచే అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టబడినప్పటికీ కాంగ్రెసు గైర్హాజరు కావడంతో ఈ తీర్మానం వీగిపోయింది. ఆయన పూర్తి కాలం కొనసాగినప్పటికీ ఆయనకు కేసులు మాత్రం అసైన్ చేయలేదు. ఇక 2011లో కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సౌమిత్రా సేన్ పై ఆర్థిక అవకతవకలపై రాజ్యసభలో తీర్మానం ప్రవేశపెట్టబడి ఆమోదించబడిరది. లోక్‌సభలో ఓటింగ్‌కు ముందే ఆయన రాజీనామా చేయడంతో ఆ వివాదం అంతటితో ముగిసిపోయింది. 2017లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి నాగార్జున్ రెడ్డిపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టబడినప్పటికీ కొంతమంది ఎంపిలు తమ సంతకాలను ఉపసంహరించడంతో అది కూడా వీగిపోయింది. 2018లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాపై రాజ్యసభలో విపక్షాలన్నీఏకమై రాజకీయపరమైన అభిప్రాయాలతో అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ రాజ్యసభ చైర్మన్ దాన్ని ప్రాథమిక దశలోని తిరస్కరించడంతో తీర్మానం ముందుకు పోలేదు. ఇలా వెలుగులోకి వచ్చిన సంఘటనలు కొన్ని మాత్రమేనని చీకట్లో ఇంకా ఎన్ని ఉన్నాయోనని ప్రజాస్వామికవాదులు గుసగుసలాడుకుంటున్నారు. రాజ్యాంగపరమైన అంశాలపై ఇటీవల దాఖలైన పలు పిటిషన్లను నామమాత్రమైనా పరిశీలించకుండానే ఆదిలోనే కొట్టివేయడాన్ని ఈ సందర్భంగా ఉటంకిస్తున్నారు. ప్రజాభిప్రాయానికి ప్రతిబింబంగా నిలిచే పార్లమెంటును సైతం న్యాయమూర్తుల నియామకంలో భాగస్వామ్యం చేయకపోవడమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. మరోపక్క స్వయం ప్రతిపత్తి అనే పేరున న్యాయ వ్యవస్థలో న్యాయమూర్తుల నియామకాన్ని న్యాయమూర్తులే చేపట్టడం వల్ల పారదర్శకత లోపిస్తున్నదని, జవాబుదారీతనం అడుగంటుతుండడమేకాక 'అంకుల్ జడ్జ్ సిండ్రోమ్' వల్ల తమ అనుయాయులకే పెద్దపీట వేసే అవకాశం ఉన్నదని న్యాయ కోవిదులు అభిప్రాయపడుతున్నారు. దీన్ని అధిగమించడానికి 99వ రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకువచ్చిన జాతీయ న్యాయ నియామకాల కమిషన్ తరహాలో సరికొత్త కమిషన్ ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని రాజ్యాంగ నిపుణులు సైతం కోరుతున్నారు. మొత్తం మీద పూర్తిస్థాయిలో వ్యవస్థను ప్రక్షాళన చేసి సగటు భారతీయునిలో రాజ్యాంగం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా అడుగులు పడతాయని ఆశిద్దాం!

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## సంతలో సరస్వతి

అక్షరాభ్యాసానికి లక్షల్లో ఆరగించి
అరకొరగా సదువు చెప్పి
"నిరుద్యోగ"పత్రాలను అప్పచెప్పి

గురు బ్రాహ్మ గురు విష్ణని
గప్పాలు కొట్టి మరి

ఆ బ్రాహ్మ జీత భత్యాలను దోపిడీల
రాత రాసే దొంగ యాజమాన్యాలు

శాస్త్రీయత కరువైన పుక్కిటి పురాణాల్ని చేర్చి
చెద పట్టిన చరిత్రను అనువుగా సవరించి

నూతన విద్య అంటూ
అజ్ఞాన నూతిలోకి విద్యార్థిని నెట్టేసి
పైత్యమెక్కి ప్రవర్తించే పలు రాజకీయ
పార్టీలు

ప్రభుత్వాల బడులంటే
పురుగన్నాల మడులేనని
మరుగుదొడ్డి వ్యదలేనని

పేద బిడ్డ పరిగెడుతూ
నీకెంతో దూరమయ్యే

తల్లీ సరస్వతీ దేవి
నీకు గుడిలోన దండమెట్టి
విద్యా వీధిలోన బేరమెట్టే
నా దేశం?



రచయిత:
నేపా సంతోష్
అచ్యుత్ కుమార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్,
కాళోజి ప్రతిభ
పురస్కార గ్రహీత.

## జవాబు చెప్పేదెవరు?

పాలకపక్షం ప్రతిపక్షం
ఒకసారివాళ్ళు ఒకసారి వీళ్ళు
రెండూ పాలక పక్షాలే!

వాళ్ళ దోపిడీని వాళ్ళే
నువ్వు దొంగంటే నువ్వుదొంగని
బయటపెడు తుంటారు!

వీళ్ళనుంచి నేర్చుకొనేది?
దొరికింది దొరికినట్టు నొక్కేద్దాం!
యధారాజా తధాప్రజా!

ఇంతేకదా సమాజం తీరు!
మంచిపనులు చేసేదెవరు?
చేసినా చెయ్యనిచ్చే దెవరు?

అందుకే వీళ్ళ పాలనకు
"దోపిడీరాజ్యం దొంగల రాజ్యం"
అన్న నానుడి నడుస్తోంది!

మార్చాలని ప్రగతిశీలురు
ప్రయత్నాలు చేస్తుంటారు!
ముందుకు పోనిచ్చేదెవరు?

ఆ దొంగలంతా కలిసి
'వీళ్ళను' దొగల్ని చేస్తారు!
ఎన్కౌంటర్లకుగురిచేస్తారు!

ఇదీ సమాజ జీవన దృశ్యం!
స్వాతంత్ర్య సాధన తర్వాత
ఒక్క'నోబెల్'సాధించారా?

కులాలు మతాలు దేవుళ్ళు
పుష్కరాలు, కుంభమేళాలు
వీటినిస్వాగతించేప్రభువులు!

ప్రభువులే మూఢవిశ్వాసులు!
నోబెల్స్ ఎలావస్తాయి?
నాప్రశ్నకుజవాబుచెప్పేదెవరు?

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

# ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిపై చిత్తశుద్ధితో పనిచేస్తోంది ప్రభుత్వం

వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

- ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షలో పాల్గొన్న ఎంపీ
- 2009 తర్వాత మొదటిసారి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం
- గత ప్రభుత్వాలు సమీక్ష సమావేశాలకు దూరం
- సమీక్ష కు ముందు ఆస్పత్రి ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎంపీ కావ్య





**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**
జిల్లా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పాల్గొన్నారు. సమీక్షకు ముందు ఆసుపత్రిలోని విభాగాలు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను ఎంపీ పరిశీలించారు. ఇన్‌పేషెంట్, అవుట్ పేషెంట్ విభాగాలు, ల్యాబ్‌లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందుతున్న వైద్య సేవలపై అధికారుల వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఆసుపత్రిలో అత్యవసరంగా అవసరమయ్యే మందులు, బ్లడ్, ఆక్సిజన్ తదితర సదుపాయాల లభ్యతను పరిశీలించారు. గర్భిణీలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, వైద్యం అందుబాటు గురించి అడిగి తెలుసుకున్నారు.
తరువాత జరిగిన సమీక్ష సమావేశంలో ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ 2009 తర్వాత ఇదే మొదటిసారి అభివృద్ధి కమిటీ సమీక్ష జరగడం విశేషమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిపై ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది ఉదాహరణ అని పేర్కొన్నారు. ఆసుపత్రిలో శానిటేషన్, తాగునీటి సౌకర్యాలు మెరుగుపరచాలని, సాధారణ ప్రసవాల శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, డిఎంహెచ్ఓ, ఆసుపత్రి సూపరిండెంట్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నారి సహస్రకు ఉచిత వైద్యం

- మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
ఇటీవల పెద్దపల్లి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మూడున్నర సంవత్సరాల చిన్నారి సహస్రకు ప్రభుత్వ ఖర్చుతో వైద్యం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.
ఈ నెల 5న పెద్దపల్లి జిల్లాలో బసంత్‌నగర్‌కు చెందిన గుంటిపల్లి రాము, ఆయన భార్య అనూష రోడ్డు ప్రమాదంలో మరణించారు. ప్రమాద సమయంలో వారితో ఉన్న వారి కుమార్తె సహస్ర తీవ్రంగా గాయపడింది. బాధితులను తొలుత కరీంనగర్‌కు తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో సహస్రను మంగళవారం హైదరాబాద్‌లోని రెయిన్‌బో హాస్పిటల్‌కు తరలించారు.
చిన్నారి పరిస్థితిపై మీడియా కథనాలను గమనించిన మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు. సహస్రకు అవసరమైన చికిత్స పూర్తిగా ఉచితంగా అందించాలంటూ ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. వైద్యం కోసం అవసరమైన అన్ని ఖర్చులను ప్రభుత్వం భరించనుందని స్పష్టం చేశారు.
ఆదేశాల మేరకు హైదరాబాద్ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకట్ రెయిన్‌బో హాస్పిటల్‌కి వెళ్లి సహస్ర ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. వెన్నుపూసకు తీవ్ర గాయం జరిగిందని, ఆపరేషన్ అవసరమని వైద్యులు తెలిపారు. హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడిన డీఎంహెచ్‌వో, చిన్నారి ఆరోగ్యం విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సూచించారు. బాధిత కుటుంబ సభ్యులను కలుసుకుని ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.





## ఘనంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి జన్మదిన వేడుకలు

**జమ్మికుంట,తెలంగాణ ముచ్చట్లు:**
జమ్మికుంట గాంధీ చౌరస్తాలో మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు తేలకుంట్ల ప్రశాంత్ (సన్నీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ సందర్భంగా ప్రసంగించిన నాయకులు మాట్లాడుతూ, దేశిని స్వప్నకోటి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో పట్టణ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని, ప్రజల మద్దతుతో సామాజిక అవగాహన కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవలు నిర్వహించారని తెలిపారు. ఆయన ప్రజల పట్ల ఉన్న నిబద్ధత, వినయశీలత అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయనకు మరిన్ని మంచి పదవులు లభించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బొమ్మకంటి సందీప్, హుజురాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దౌలత్ పాషా, జనరల్ సెక్రటరీ పంజాల అజయ్, మధు, సుధీర్, తేజ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై భార్గవ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**హుజురాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ట్రైనింగ్ ఎస్సై భార్గవ్, ఇద్దరు కానిస్టేబుళ్లు ఆకాష్ రెడ్డి, అజయ్‌లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ అంశంపై మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ విభాగం రాష్ట్ర ఇన్‌చార్జ్ తిప్పారపు సంపత్ మాట్లాడారు.
తాజాగా నమోదైన ఈ కేసును దళిత సమాజానికి చట్టపరంగా లభించిన విజయం అని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికి సమాన హక్కులను కల్పిస్తుందని, పోలీస్ అధికారులు చేసిన అన్యాయంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం మంచి పరిణామమని వ్యాఖ్యానించారు. బాధితుడు బత్తుల మహేందర్ కుటుంబానికి ప్రాణహాని ఉందని పేర్కొంటూ, వారికి ఏదైనా ప్రమాదం జరిగితే ఆ బాధ్యత ఎస్సై భార్గవ్‌దేనని పేర్కొన్నారు. అలాగే, దళిత బహుజన మైనార్టీ వర్గాలకు చెందిన వారిపై జరిగిన అన్యాయంపై చట్టపరమైన పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎస్సై భార్గవ్ సహా సంబంధిత కానిస్టేబుళ్లను వెంటనే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.
ఈ సమావేశంలో బాధితుడు బత్తుల మహేందర్, అతని తల్లి బత్తుల శంకరమ్మ, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ న్యాయవాది జీడి రవితేజ, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ మాదిగ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.





## మనిషిలా బ్రతుకు

ఓ మనిషి ఆధిపత్యం కోసం వెంపర్లాడకు
క్రమశిక్షణ పేరుతో పిల్లలపై
పద్ధతుల పేరుతో భార్యపై
వ్యత్యాసాల పేరుతో స్నేహంపై
అహంకారం పేరుతో తోటి కొలీగ్స్ పై
యజమాని పేరుతో శ్రమజీవులపై
ప్రతినిత్యం నీవు చేసేది ఏమిటి
క్రమశిక్షణ కాదు ముమ్మాటికి ఆదిపత్యం !
జాలి లేని నిర్దయత్వం ప్రేమలేని ఏ
పనైనా కరుణ లేని ఏ మాటలు అయినా
ఎదుటివారి హృదయాలను గాయాలు చేస్తాయి !
వాటి తీవ్రత స్థాయి పెరిగితే
తిరుగుబాటు ఎదురవుతుంది !
అది కుటుంబం అయినా సమాజమైన !
అతను ఎంత హోదాలో బ్రతికాడో
ఎంత క్రమశిక్షణతో మెలిగాడు అంటారు !
వాటి వెనుక దాగి ఉన్నా అణచివేత
తీవ్రత హృదయ రిక్టార్ స్కేల్ పై
ఎంత మనశ్శాంతిని కోల్పోయేలా చేసిందో
ఎంత వేదన తరంగాలను మోసుకెళ్లింది
ఎంత గుండె కోతను అనుభవించేలా చేసిందో !
గడిచిపోయిన కాలం సాక్షిగా చెబుతున్నా
ఓ మనిషిలా ఎలా బ్రతకాలో నేర్చుకో !
నీ సహజత్వంతో నీవు జీవించు !అనంతమైన
ప్రేమ ఒక హృదయం నుంచి
ఇంకొక హృదయానికి ఎలా
పయనిస్తుందో తెలుస్తుంది !
వట్టి చేతులతో వచ్చిన నీవు
మరో తరానికి వెలుగువై ఎలా నిష్క్రమిస్తున్నావో
నీకే అర్థం !అవుతుంది
జననం లాగా మరణం కూడా
సహజమనిపిస్తుంది !

రచన-
అబ్రహం పులిపాటి



## కురుమ గోళ్ళకు మంత్రి పదవి కేటాయించాలి

- కురుమ గోళ్ళలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది
- గొర్రెల పెంపకదారుల సహకార సంఘం కార్యదర్శి కొమ్ము నరేష్

**జమ్మికుంట,తెలంగాణ ముచ్చట్లు:**
రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కురుమ గోళ్లకు ప్రాధాన్యత కలిపించకపోవడాన్ని తీవ్రంగా ఖండించిన జమ్మికుంట గొల్ల గొర్రెల పెంపకదారుల సహకార సంఘం కార్యదర్శి కొమ్ము నరేష్, కురుమ గోళ్ళ సామాజిక వర్గాన్ని నిర్లక్ష్యం చేయడం అన్యాయమన్నారు.
తెలంగాణలో బీసీ వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్న హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినా, కురుమ గోళ్ళ వంటి ప్రధాన బీసీ వర్గానికి మంత్రి పదవి ఇవ్వకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జనాభా పరంగా రెండవ స్థానంలో ఉన్న కురుమ గోళ్ళకు న్యాయం చేయకుండా మంత్రివర్గ విస్తరణను పూర్తిచేయడం వివక్షాస్పదమని అభిప్రాయపడ్డారు.
ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కురుమ వర్గానికి మంత్రి పదవి, గొర్రెల పంపిణీ వంటి పథకాలు అమలయ్యాయని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కురుమ గోళ్ళను పూర్తిగా పక్కనపెట్టిందని ఆరోపించారు.
ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా కురుమ గోళ్ళ వర్గానికి చెందిన ప్రజలు ఏకమై ఆందోళన కార్యక్రమాలు చేపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జింకిరి రమేష్, తనుగుల రాకేష్, నీలం సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**హుజురాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ 60వ జన్మదినాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో మరిన్ని పదవులు లభించాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చల్లూరి విష్ణువర్ధన్, మేకల రాజ్ కుమార్, సందీప్, అరుణ్, మండల ప్రధాన కార్యదర్శి పంజాల రాజు, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ రేవంత్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సంపత్, రామ్మోహన్, సాయి, బన్నీ సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ లోని జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో ఫీజు రాయితీ

(మొదటి పేజీ తరువాయి)

దానికి సంబందించిన ఉత్తర్వులను మంగళవారం ఆమె విడుదల చేశారు. హైదరాబాద్ లో పని చేస్తున్న జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే %% టీడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షులు బి అరుణ్ కుమార్, కార్యదర్శి బి జగదీశ్వర్ కోరిన విషయం తెలిసిందే. దీనికి డీఈవో రోహిణి సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ లో ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల మేనేజ్మెంట్లు జర్నలిస్ట్ ల పిల్లలకు ఫీజులో 50 శాతం వరకు రాయితీ కల్పించాలని కోరారు. డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐఓఎస్? (ఎంఈవో) లు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్తర్వులు జారీ చేయడం పట్ల డీఈవో రోహిణి కి హెచ్ యూజే టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు అరుణ్ కుమార్, కార్యదర్శి జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని హైదరాబాద్ లోని జర్నలిస్ట్ లు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రూ.2125 కోట్ల పెట్టుబడులు... 5020 మందికి ఉపాధి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)




రాష్ట్రంలో యూఏఈకు చెందిన శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ సంయుక్తంగా రూ.2125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడిరచారు. ఇందుకు రాష్ట్రానికి చెందిన అయిదు స్థానిక కంపెనీలతో.. ఈ రెండు సంస్థలు మంగళవారం డా.బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో అవగాహన ఒప్పందం చేసుకున్నాయన్నారు. తద్వారా కొత్తగా మరో 5020 మంది తెలంగాణ యువతకు ఉపాధి లభిస్తుందని వివరించారు. 'రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి... తెలంగాణ యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పం' అని ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో పేర్కొన్నారు. '18 నెలల్లో 60వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఏడాదిన్నర కాలంలో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకు తీసుకొచ్చాం. ఫలితంగా ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా తెలంగాణ యువతకు ఉద్యోగాలు లభించాయి. ఈ ప్రయాణంలో ఈరోజు మరో గొప్ప అడుగు ముందుకేశాం' అని అన్నారు. 'అటు సంక్షేమం.. ఇటు అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా దూసుకెళ్తున్న తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యయ్యేందుకు ముందుకొచ్చిన యూఏఈకి చెందిన ప్రముఖ కంపెనీలు శైవ గ్రూప్(%వాష్ట్రaఅజa Gతీశీజూ%), టారనిస్ కేపిటల్(%aతీaఅఱం జaజూఱ్aశ్రీ%) ను ప్రభుత్వం తరఫున సాదరంగా ఆహ్వానిస్తున్నాం' అని చెప్పారు. 'శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ సంయుక్తంగా రివలేషన్స్ బయోటెక్ లో రూ.1360 కోట్లు, మనాకిన్ బయోలో రూ.340 కోట్లు, స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్ మెంట్స్ అడ్వైజర్స్ లో రూ.80 కోట్లు, ఎగ్జిగెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.90 కోట్లు, యంత్ర టెక్ కంట్రోల్స్ లో రూ.255 కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయి' అని చెప్పారు. 'ఇది తొలి అడుగు మాత్రమే. రాబోయే మూడేళ్లలో బయోటెక్, ఏఐ, డేటా సెంటర్, డిఫెన్స్, ఎనర్జీ, ఫిన్ టెక్, పబ్లిక్ సెక్టార్స్ తదితర రంగాల్లో లో మరో రూ.24వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ సంసిద్ధత వ్యక్తం చేశాయి' అంటూ హర్షం వ్యక్తం చేశారు. 'ఈ రెండు కంపెనీలు రాబోయే మూడేళ్లలో బయోటెక్ రంగంలో తినుబండారాల్లో చక్కెర శాతాన్ని తగ్గించడం, యాంటీ డయాబెటిక్, ఫుడ్ మేనేజ్ మెంట్ ఉత్పత్తులు, పబ్లిక్ సెక్టార్ లో ఫోర్త్ సిటీ, ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పై నమ్మకం ఉంచి... 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకొచ్చిన వీరికి ప్రత్యేక ధన్యవాదాలు' అని చెప్పారు. 'కొందరు రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదు... పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయంటూ మా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి వారికి మేం తీసుకొస్తున్న పెట్టుబడులు, కల్పిస్తున్న ఉద్యోగాలు కనిపించడం లేదా..? ఒక్కసారి తెలంగాణ ప్రజలు ఆలోచించాలి' అని కోరారు. 'ఇక్కడి యువత ప్రతిభే మాకున్న పెద్ద ఆస్తి. డిగ్రీ, ఇంజినీరింగ్ పట్టా తీసుకుని బయటికొచ్చే విద్యార్థుల్లో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు ఉండటం లేదనే ఫిర్యాదు పారిశ్రామికవేత్తల నుంచి తరచూ వస్తోంది. ఈ అంతరాన్ని తగ్గించేందుకే అంతర్జాతీయ ప్రమాణాలతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేశాం. మీ అందరి భాగస్వామ్యంతో కోర్సులకు రూపకల్పన చేసి.. మీకు కావాల్సిన మానవ వనరులను రెడీమేడ్ గా అందిస్తున్నాం. మీకు ఖర్చు, శ్రమ తగ్గిస్తున్నాం' అని పారిశ్రామికవేత్తలకు వివరించారు. 'తెలంగాణ ఒక రాష్ట్రం కాదు... అవకాశాల గని. ప్రతిభకు కేరాఫ్ అడ్రస్. కొత్త ఆలోచనలు, సృజనాత్మకత, ఆవిష్కరణలకు కేంద్రం. అంతర్జాతీయ భాగస్వామ్యాలకు గమ్యస్థానం. మీ ఎదుగుదలే... మా రాష్ట్రాభివృద్ధి అని నమ్మే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుంది. అందుకే తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలి' వారిని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాయ్ డిన్ రోచ్, శైవ గ్రూప్ ఛైర్మన్, సీఈవో అమిత్ జగన్నాథ్ వర్మ, టారనిస్ కేపిటల్ సీఈవో నికోలస్ ఎస్. బింగ్ హామ్, రివలేషన్స్ బయోటెక్ ఎండీ రవిచంద్ర బీరం, మనాకిన్ బయో డైరెక్టర్ జశ్వంత్ ప్రణవ్ యతిరాజాం, స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్ మెంట్స్ అడ్వైజర్స్ సీఈవో సంకర్ష్ చందా, ఎగ్జిగెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పాండురంగా రావు తమ్మినేని, యంత్ర టెక్ కంట్రోల్స్ సీఈవో సమీర్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.



# భార్య సోనమ్ కుట్రకు కీలక ఆధారాలు వెల్లడి

(తెలంగాణ ముచ్చట్లు)

సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసులో మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. పథకం ప్రకారం భర్త రాజా రఘువంశీని చంపించిన భార్య సోనమ్‌ను ఓ పదునైన ఆయుధం పోలీసులకు పట్టించింది! మేఘాలయలోని ఓ లోయలో ఈ నెల 2న రఘువంశీ మృతదేహం లభ్యమైన సంగతి తెలిసిందే. అతడి తలపై పదునైన ఆయుధంతో రెండు సార్లు కొట్టినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. ఇలాంటి ఆయుధాన్ని సాధారణంగా మేఘాలయలో ఉపయోగించరు! దాంతో బయటివ్యక్తుల ప్రమేయం ఉందనే అనుమానంతో ఆ దిశగా పోలీసులు దర్యాప్తు కొనసాగించారు. సుపారీ ఇచ్చిన వ్యక్తుల్లో ఒకరితో హత్యకు ముందు సోనమ్ మాట్లాడినట్లు గుర్తించారు. ఆచూకీ గల్లంతు కావడానికి ముందు ఆమె, ఇతర నిందితులు ఒకే దగ్గర ఉన్నట్లు నిర్ధారణ అయిందని ఇండోర్ పోలీసు ఉన్నతాధికారి రాజేశ్ దండోతియా వెల్లడించారు.

**రఘువంశీ అంత్యక్రియల్లో సోనమ్ ప్రియుడు**

ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న సోనమ్ ప్రియుడు రాజ్ కుశ్వాహ్ మే 18న రఘువంశీ హత్యకు ప్రణాళిక రచించి.. విశాల్ చౌహాన్, ఆనంద్ కుమార్, ఆకాశ్ రాజ్‌పూత్‌లకు సుపారీ ఇచ్చినట్లు సమాచారం. రఘువంశీ అంత్యక్రియల్లో రాజ్ కుశ్వాహ్ కూడా పాల్గొన్నాడు. ఈ మేరకు ఓ వీడియోను మృతుడి సోదరుడు బయటపెట్టారు. రఘువంశీ మృతదేహన్ని ఇండోర్‌కు తరలించిన తర్వాత బంధువులు అంత్యక్రియలకు హాజరుకావడానికి సోనమ్ కుటుంబం నాలుగైదు వాహనాలను ఏర్పాటుచేసింది. వాటిలో ఒక వాహనాన్ని రాజ్ కుశ్వాహ్ నడిపాడు. ఈ హత్యలో తన ప్రమేయం ఉందనే విషయం బయట పడకుండా ఉండేందుకే రఘువంశీ కుటుంబానికి విధేయుడిలా కుశ్వాహ్ నటించినట్లు తెలుస్తోంది.

**రూ.20 లక్షల సుపారీ ఇచ్చి..**

రఘువంశీని హత్య చేసేందుకు కిరాయి హంతకులకు సోనమ్ తొలుత రూ.4 లక్షలు ఇవ్వజూపిందని, తర్వాత ఆ మొత్తాన్ని రూ.20 లక్షలకు పెంచిందని పోలీసులు వెల్లడించారు. తన భర్త మృతదేహాన్ని లోయలో విసిరేసేందుకు నిందితులకు సహకరించిందని పేర్కొన్నారు.

**మూర్ఖులను తేలిగ్గా తీసుకోవద్దు: కంగనా**

రఘువంశీ హత్యపై స్పందించిన భాజపా ఎంపీ, బాలీవుడ్ నటి కంగనారనౌత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ''ఎంత మూర్ఖమైన చర్య ఇది. తన సొంత తల్లిదండ్రులకు పెళ్లి వద్దని చెప్పడానికి భయపడిన ఒక మహిళ.. సుపారీ ఇచ్చి మరీ ఒక క్రూరమైన హత్య చేయించింది. ఇలాంటి మూర్ఖులను తేలిగ్గా తీసుకోవద్దు. వీరు సమాజానికి అత్యంత ప్రమాదకారులు. జాగ్రత్తగా ఉండండి'' అంటూ కంగనా సోషల్ మీడియాలో పోస్టుపెట్టారు.

# గిరిజన కేఫెటేరియా, ఆలయాలను ఆవిష్కరించిన సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

శాఖామాత్యులు డా. దనసరి అనసూయ సీతక్క అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ రామచంద్రు నాయక్, ఖానాపూర్ ఎమ్మెల్యే శ్రీ వెడ్మ బొజ్జు, అసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గార్లతో కలిసి ఆవిష్కరించారు. మంత్రి సీతక్కతో పాటు ఇతర ఆహూతులు మ్యూజియం ఆవరణలో నిర్మించిన పదకొండు గిరిజన ఆలయాలను ఒక్కొక్కటిగా ఆవిష్కరించారు. అనంతరం మ్యూజియం ముందు భాగంలో ఏర్పాటు చేసిన గిరిజన కేఫెటెరియాలోకి వెళ్ళి గోండు మహిళలు కుమ్రం బాగు బాయి ఆధ్వర్యంలో తయారు చేసిన ఇప్ప లడ్డూలు, ఇప్ప బూరెలు, ఇప్ప చాట్ మసాల, దేవరకొండ ప్రాంతపు లంబాడీ మహిళలు తయారు చేసిన భాటీ (పచ్చజొన్న రొట్టె), భాజీ (ఆకు కూర), సొలోయ్ (బోటి కూర), లాప్సీ (తీపి పదార్థం) మొదలైన ఆహార పదార్థాలను ఆరగించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ గిరిజన సంస్కృతిని పరిరక్షించడంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన గిరిజన తెగలకు సంబంధించిన అన్ని (11) దేవీ దేవతలు ఆలయాలను రాష్ట్ర రాజధాని నగరంలోని గిరిజన మ్యూజియంలో ఏర్పాటు చేసుకోవడంతో నగర ప్రజలతో పాటు నగరానికి వచ్చే ప్రజలందరూ వీటిని సందర్శించే వీలు కలిగిందన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏర్పాట్లు చేసిన గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా. ఎ. శరత్, గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల, మ్యూజియం క్యురేటర్ డా. డి. సత్యనారాయణలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ ఛైర్మన్ శ్రీ తేజావత్ బెల్లయ్య నాయక్, జీసీసీ ఛైర్మన్ కొట్నాక తిరుపతి, గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు శ్రీ వి. సర్వేశ్వర్ రెడ్డి, ఛీఫ్ ఇంజనీర్ శ్రీ శంకర్, జీసీసీ జీఎం శ్రీ వి. సీతారామ్, ట్రైకార్ జీఎం శ్రీ శంకర్ రావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# ఎంఎస్ఎంఇ వ్యాపారులకు మరింత మద్దతు




ఎంఎస్ఎంఇ వ్యాపారాలకు మరింత మద్దతును అందించనున్నామని షిప్‌రాకెట్ సీఈఓ (డొమెస్టిక్ షిప్పింగ్) అతుల్ మెహతా అన్నారు. చిన్న వ్యాపారాల ఉత్పత్తుల రవాణ, అమ్మకాలకు సొల్యూషన్స్‌ను అందిస్తున్నామన్నారు. ఆ వర్గాలకు మరింత చేరువ కావడానికి హైదరాబాద్‌లో షిప్‌రాకెట్ యాత్ర 2025ను నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అతుల్ మెహతా మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని ఎంఎస్ఎంఈ వర్తకులకి అవసరమైన సాధనాలు, సాంకేతికతను సమకూర్చడంపై అవగాహన పెంచుతున్నామన్నారు. ప్రస్తుతం డెలివరీకి మూడు రోజులు పడుతోందన్నారు. త్వరలోనే ఇక్కడ గోడౌన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా డెలివరీ సమయాన్ని మూడు గంటలకు తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ''తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు షిప్‌రాకెట్ ప్లాట్‌ఫాంలో 18,000 మంది పైగా విక్రేతలు చేరారు. తద్వారా ఈ రెండు రాష్ట్రాలు షిప్‌రాకెట్‌కు వ్యూహాత్మక మార్కెట్లుగా ఆవిర్భవించాయి. ఈ విక్రేతలు మొత్తం మీద 2 కోట్ల షిప్‌మెంట్లకు దోహదపడ్డారు. 202425లో తెలుగు రాష్ట్రాల నుంచి షిప్‌మెంట్ల పరిమాణం వార్షిక ప్రాతిపదికన 25 శాతం వృద్ధితో 35 లక్షల పైగా షిప్‌మెంట్ల స్థాయికి చేరింది. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో వృద్ధిని అంచనా వేస్తున్నామన్నారు. డ్రోన్‌లతోనూ డెలివరీ సేవలను అందుబాటులోకి తేనున్నామన్నారు.

# ఎంఎస్ఎంఈలపై మరింత ఫోకస్

త్వరలో పబ్లిక్ ఇష్యూకి వస్తోన్న ఈకామర్స్ ప్లాట్ ఫామ్ షిప్‌రాకెట్.. ఎంఎసఎంఈలకు తన సేవలను మరింత విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయంగా, దేశీయంగా తమ వ్యాపారాలను విస్తరించాలనుకునే ఎంఎస్ఎంఈలకు ప్రత్యేకమైన సేవలందించనున్నట్లు సంస్థ సీఈఓ (డొమెస్టిక్ షిప్పింగ్) సీఈఓ అతుల్ మెహతా చెప్పారు. షిప్‌రాకెట్ పోర్టల్‌పై ఇప్పటికే 3 లక్షల మంది విక్రేతలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ల నుంచి దాదాపు 18 వేల మంది విక్రేతలు షిప్‌రాకెట్ ద్వారా 2 కోట్లకు పైగా ఉత్పత్తులను విక్రయించారని తెలిపారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల నుంచి ఎంఎసఎంఈలు చేసిన షిప్‌మెంట్స్ 35 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. కాగా కంపెనీ హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా 32 వేర్‌హౌసెసను నిర్వహిస్తోందని మెహతా చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఢల్లీలో డార్క్ స్టోర్స్ పేరుతో క్విక్ కామర్స్ సేవలను ప్రారంభించామని, దశల వారీగా దీన్ని ఇతర నగరాలకు విస్తరించనున్నట్లు ఆయన చెప్పారు.

# 3400 కిలోల అక్రమ బంగారం సీజ్

సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. ఈ ప్రభుత్వ సంస్థ నోట్లను ముద్రిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో ూూవీజIూ 1,200 కోట్ల నోట్లను ముద్రించిందని ఆర్థిక మంత్రి చెప్పారు. 202425 మధ్యకాలంలో ప్రభుత్వం 3.4 మెట్రిక్ టన్నుల బంగారాన్ని అంటే 3400 కిలోల స్మగ్లింగ్ ద్వారా పట్టుబడినట్లు, ఆ బంగారాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి అప్పగించిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూన్ 9న తెలిపారు. ఈ పనులన్నీ సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ద్వారా చేఇనట్లు తెలిపారు. ఢల్లీలో ూూవీజIూ కొత్త కార్పొరేట్ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభిస్తూ సీతారామన్ ఈ విషయం వెల్లడిరచారు. ఇప్పుడు అక్రమంగా రవాణా చేయబడిన బంగారం పట్టుబడినప్పుడల్లా, దానిని ూూవీజIూ ద్వారా శుద్ధి చేసి ఆపై RదీI కి అందజేస్తారు అని సీతారామన్ అన్నారు. 202324లో మొత్తం 4,869 కిలోల స్మగ్లింగ్ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో మయన్మార్ సరిహద్దు స్మగ్లింగ్‌కు అతిపెద్ద స్మగ్లింగ్ మార్గంగా ఉండేది.



అక్రమ బంగారం అక్రమ రవాణాను ఆపడం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ బృందం బాధ్యత. ప్రతి సంవత్సరం ఇంత పెద్ద మొత్తంలో బంగారం పట్టుబడుతున్నప్పటికీ, సరిహద్దు దాటి అక్రమ రవాణాను పూర్తిగా ఆపడం ఇప్పటికీ ఒక సవాలుగానే ఉంది. ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న బంగారాన్ని కేంద్ర బ్యాంకు బంగారు నిల్వలకు జోడిస్తోంది. దాని ద్రవ్యీకరణ ప్రక్రియను క్రమబద్ధీకరిస్తోంది. ఒక వైపు, ఇది అక్రమ వాణిజ్యానికి దెబ్బ తగులుతుండగా, మరోవైపు, దేశ బంగారు మూలధనం బలపడుతోంది. ూూవీజIూ సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. ఈ ప్రభుత్వ సంస్థ నోట్లను ముద్రిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో ూూవీజIూ 1,200 కోట్ల నోట్లను ముద్రించిందని ఆర్థిక మంత్రి చెప్పారు. 201617లో ూూవీజIూ కూడా తన అప్పులన్నింటినీ తిరిగి చెల్లించిందని అన్నారు. 202324లో కంపెనీ రూ.364 కోట్ల డివిడెండ్‌ను కూడా ప్రకటించింది. ఇది దాని ఆర్థిక పరిస్థితిని చూపిస్తుంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# ఆర్‌సిబి ముందే టైటిల్ గెలిచి ఉంటే.. ఈ ఘటన జరిగేది కాదు..

బెంగళూరు వేదికగా జరిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) విజయోత్సవ వేడుక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందడం, పులువురు తీవ్ర గాయాలకు గురి కావడం భారత క్రికెట్‌ను కుదిపేసిన సంగతి తెలిసిందే. ఈ విషాధ ఘటనపై పలువురు మాజీ క్రికెటర్లు తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తూనే ఉన్నారు. తాజాగా భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఓ ఆంగ్ల దినపత్రికకు రాసిన వ్యాసం వైరల్‌గా మారింది. ఈ కాలంలో గవాస్కర్ ఘటనకు దారి దీసిన విషయాలను పూచగొచ్చినట్టు వివరించాడు. బెంగళూరు ఐపిఎల్ ఆరంభంలోనే ట్రోఫీని సాధించి ఉంటే ఇలాంటి సంఘటన జరిగేది కాదని అభిప్రాయపడ్డాడు. ఐపిఎల్ ప్రారంభం నుంచే బెంగళూరు టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగడం అనవాయితీగా మారింది. అయితే 17 ఏళ్ల గడిచినా ట్రోఫీ దక్కక పోవడంతో ఛాలెంజర్స్ అభిమానుల్లో నిరాశ, నిస్పృహాలు స్పష్టంగా కనిపించాయి. ప్రతి సీజన్‌లో ఈ సల కప్ నమ్‌దే అంటూ బరిలోకి దిగడం వట్టి చేతులతో తిరిగి రావడంతో అభిమానుల్లో తీవ్ర భావోద్వేగానికి గురయ్యే వారు. కానీ ఈ సీజన్‌లో ఆర్‌సిబి ఐపిఎల్ ట్రోఫీ సాధించడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయిందన్నారు. తమ కల సాకారం కావడంతో ఆనందంతో ఊగిపోయారు. రాత్రంతా సంబరాల్లో మునిగి తేలారు. తెల్లారే ఆర్‌సిబి నిర్వాహకులు విజయోత్సవాలను ఏర్పాటు చేయడం, దీన్ని చూసేందుకు అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పించడంతో వారు చిన్నస్వామి స్టేడియానిక పొటెత్తారు. లక్షల సంఖ్యంలో తరలివచ్చిన అభిమానులను కట్టడి చేయడం పోలీసులకు తలకు మించిన పనిగా మారిందని, పరిస్థితి అదుపు తప్పి ఈ విషాధ ఘటన జరిగిందని గవాస్కర్ పేర్కొన్నాడు. ఆర్‌సిబి కనీసం పదేళ్ల ముందు ఐపిఎల్ గెలిచి ఉంటే ఇలాంటి ఘటన జరిగేది కాదని స్పష్టం చేశాడు.

# అల్కరాజ్ అదరహో..



ప్రపంచ పురుషుల టెన్నిస్‌లో సరికొత్త ప్రత్యర్థులుగా జన్నిక్ సినర్ (ఇటలీ), కార్లొస్ అల్కరాజ్ స్పెయిన్)లు అవతరించారు. వీరి ఆట దశాబ్దాలపాటు ప్రపంచ టెన్నిస్‌ను శాసించిన రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్), రఫెల్ నాదల్ (స్పెయిన్), నొవాక్ జకోవిచ్ (సెర్బియా)లను తలపిస్తోంది. కిందటి ఏడాది జరిగిన గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో అల్కరాజ్, సినర్‌లు రెండేసి ట్రోఫీలను గెలుచుకున్నారు. తాజాగా ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన రెండు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో సినర్, అల్కరాజ్ చెరో ట్రోఫీని సొంతం చేసుకున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను సినర్ గెలుచుకోగా, అల్కరాజ్ ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా నిలిచాడు. ఆదివారం ఐదు గంటలకు పైగా సాగిన హోరాహోరీ సమరంలో అల్కరాజ్ విజయం సాధించాడు. సినర్ చివరి వరకు గట్టి పోటీ ఇచ్చినా రన్నరప్‌తో సరిపెట్టుకోక తప్పలేదు. అల్కరాజ్ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకోవడం కెరీర్‌లో ఇది రెండోసారి. కిందటి ఏడాది కూడా అతను విజేతగా నిలిచాడు. ఇక సినర్‌తో జరిగిన ఫైనల్లో ఓటమి అంచుల వరకు వెళ్లిన అల్కరాజ్ అసాధారణ పోరాట పటిమతో టైటిల్‌ను దక్కించుకోవడం ప్రపంచ టెన్నిస్ రంగాన్ని ఆశ్చర్యంలోకి నెట్టింది. అతని ఆట ప్రపంచ టెన్నిస్ దిగ్గజం త్రయం ఆటను గుర్తుకు తెచ్చింది. ఫెదరర్, నాదల్, జకోవిచ్‌లు ఎలా అయితే చివరి వరకు పట్టువీడకుండా పోరాడుతారో అల్కరాజ్ కూడా అలాగే ఆడి ట్రోఫీని గెలుచుకోవడం విశేషం. ఒక్క గేమ్ ఓడితే చాలు ఓటమి పాలయ్యే స్థితి నుంచి టైటిల్ సాధించే దాకా సాగిన అల్కరాజ్ ఆట తీరును ఎంత పొగిడినా తక్కువే. ప్రపంచ గ్రాండ్‌స్లామ్ చరిత్రలోనే అతని ఆట చిరకాలం తీపి జ్ఞాపకంగా ఉండి పోవడం ఖాయం. సినర్ నోటిదాకా వచ్చిన ట్రోఫీని అల్కరాజ్ లాగేసుకున్న తీరును చూస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఈ విజయం అల్కరాజ్ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తన ఆరాధ్య ఆటగాడు నాదల్‌ను తలపిస్తూ అల్కరాజ్ చేసిన పోరా ట పటిమను అభిమానులు ఎప్పటికీ గుర్తించుకుంటారు. గతంలో ఫెదరర్, నాదల్, జకోవిచ్‌ల మధ్య కూడా ఫైనల్లో పోరు ఇలాగే ఉండేది. తాజాగా సినర్, అల్కరాజ్‌ల మధ్య పోరు కూడా త్రయం ఆటను గుర్తు చేసింది. రానున్న రోజుల్లో సినర్, అల్కరాజ్‌ల మధ్యే గట్టి పోటీ ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఫైనల్లో ఓడినా సినర్ పోరాట పటిమను తక్కువ చేసి చూడలేం. కీలక సమయంలో ఒత్తిడికి గురి కావడం వల్లే అతను ఓటమి పాలు కావాల్సి వచ్చింది. ఇకపై జరిగే ప్రతి గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో కూడా సినర్, అల్కరాజ్‌ల మధ్య పోటీ ఉండే అవకాశాలున్నాయి.

# టెస్టు సిరీస్‌కి ముందు పంత్ వార్నింగ్..



ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌కు ముందు రిషభ్ పంత్ తన పవర్‌ఫుల్ ఫామ్‌ను మళ్లీ అందుకున్నట్టు కనిపిస్తోంది. ప్రాక్టీస్‌లో స్టేడియం పైకప్పును సిక్స్‌తో పగల గొట్టి తన అగ్రెషన్ చూపించాడు. శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని యువ జట్టులో పంత్ వైస్ కెప్టెన్‌గా కీలక పాత్ర పోషించనున్నాడు. విరాట్, రోహిత్ లేని సందర్భంలో భారత యువ ఆటగాళ్లకు ఇది తొలి పెద్ద పరీక్ష. జూన్ నుంచి ఆగస్టు వరకు ఐదు టెస్టుల సిరీస్ ఇంగ్లండ్‌లో జరగనుంది. ఇంగ్లండ్ బెజ్‌బాల్ స్టైల్‌కి భారత బౌలింగ్ ఎలా తీరుస్తుందో అన్నదే ప్రధాన ఆసక్తికర అంశం. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో రిషభ్ పంత్ తన అత్యుత్తమ ఫామ్‌లో లేకపోయినా, చివరి మ్యాచ్‌లో శతకంతో ఆకట్టుకున్నాడు. ఇప్పుడు, ఇంగ్లండ్‌లో జరగనున్న కీలక ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు అతడు మళ్లీ తన పాత 'క్లీన్‌హిట్టింగ్' మేజిక్‌ను తిరిగి పొందినట్లు కనిపిస్తోంది. టెస్టు క్రికెట్‌లో దూకుడైన ఆటతీరు విషయంలో రిషభ్ పంత్‌కు సమానులు చాలా తక్కువమంది మాత్రమే ఉంటారు. ఇంగ్లండ్‌తో సిరీస్‌లోనూ భారత జట్టు అతని దూకుడే ఆశిస్తోంది. తాజాగా, అతను వాషింగ్టన్ సుందర్ వేసిన బంతిని శక్తివంతంగా స్లాగ్ స్వీప్ చేస్తూ, నేరుగా స్టేడియం పైకప్పును ఢీకొట్టి పగలగొట్టాడు. ఈ వీడియోను జుూాచీషతీఅషఱఅటఓ తమ అధికారిక (ట్విట్టర్) ఖాతాలో షేర్ చేసింది. ఇది పంత్ ప్రత్యేకతకు నిదర్శనం. ఇంగ్లండ్ బలమైన టీమ్ అయినప్పటికీ, పంత్ ఆటతీరు భారతానికి పెద్ద బలంగా మారనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు టెస్టుల నుంచి రిటైర్ కావడంతో, పంత్‌కు ఈ సిరీస్‌లో పెద్ద బాధ్యత ఉండనుంది. యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని జట్టులో పంత్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. 2018లో ఇంగ్లండ్ టూర్‌లోనే టెస్టు అరంగేట్రం చేసిన పంత్, అక్కడ 9 టెస్టుల్లో 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. తెలుపు బంతితో తడబడినా, టెస్టుల్లో మాత్రం అతడు ఎప్పుడూ నమ్మకమైన ఆటగాడిగా నిలుస్తూ పలు జ్ఞాపకంగా నిలిచే ఇన్నింగ్స్‌లు ఆడాడు. జూన్ చివరి వారం నుంచి ఆగస్టు మధ్య వరకు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగనుంది. ఇంగ్లండ్ ''బెజ్‌బాల్'' స్టైల్‌పై భారత స్పిన్ ం పేస్ బలాలు ఎలా ప్రభావం చూపిస్తాయో చూడాలి. ఇంగ్లండ్ గడ్డపై భారత యువకుల తరం సంచలనం చేస్తుందా? గిల్‌పంత్ జోడీకి ఇది పరీక్షా సమయం కానుంది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు నికోలస్ పూరన్ వీడ్కోలు!




**అంతర్జాతీయ క్రికెట్ నుంచి మరో స్టార్ ప్లేయర్ తప్పుకున్నాడు. వెస్టిండీస్ విధ్వంసక బ్యాటర్ మూడు ఫార్మట్లకు వీడ్కోలు పలికాడు. 29 ఏండ్ల వయస్సులోనే రిటైర్మెంట్ ప్రకటించి క్రికెట్ ప్రపంచానికి షాకిచ్చాడు. విండీస్ వికెట్ కీపర్-బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. అయితే ఫ్రాంచైజ్ క్రికెట్‌లో మాత్రం కొనసాగుతానని వెల్లడిరచారు. దక్షిణాఫ్రికా క్రికెటర్ హెన్రిచ్ క్లాసెన్ రిటైర్మెంట్ ప్రకటించిన కొన్ని రోజుల వ్యవధిలోనే పూరన్ అంటర్జాతీయ క్రికెట్ నుంచి తప్పకోవడం విశేషం. ఈమేరకు పూరన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశాడు. ఇది ఎంతో కఠినమైన నిర్ణయమని, అయినప్పటికీ చాలా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నా అని రాసుకొచ్చాడు. 'చాలా ఆలోచించిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాలని నిర్ణయించుకున్నా. తాము ఎంతో ఇష్టపడే ఈ ఆట చాలా ఇచ్చింది. ఇస్తూనే ఉంటుంది. వెస్టిండీస్ ప్రజలకు ప్రాతినిధ్యంవహించే అవకాశం ఎంతో ఆనందాన్ని, మరపురాని జ్ఞాపకాలు మిగిల్చింది. ఆ మెరూన్ రంగు ధరించడం, జాతీయగీతం కోసం నిలబడటం, మైదానంలోకి అడుగుపెట్టిన ప్రతిసారీ పూర్తిస్థాయిలో ప్రదర్శన ఇవ్వడం. నిజంగా మాటల్లో చెప్పడం కష్టం. కెప్టెన్‌గా జట్టును నడిపించడం నేను ఎల్లప్పడూ గుర్తుంచుకునే గౌరవం' అని రాసుకొచ్చారు. నాపై చూపిన అమితమైన ప్రేమకు ధన్యవాదాలు, కష్ట సమయాల్లో నావెంటే ఉన్నారంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ ప్రయాణంలో నాతో కలిసినందుకు కుటుంబ సభ్యులు, స్నేహితులకు ధన్యవాదాలు తెలిపారు. వారి నమ్మకం, మద్దతు తనను ముందుకు నడిపించాయని చెప్పారు. విండీస్ తరఫున 61 వన్డేలు ఆడిన ఈ లెఫ్ట్ హాండ్ బ్యాటర్ 1983 రన్స్ చేశాడు. వాటిలో 3 సెంచరీలు ఉన్నాయి. 106 టీ20ల్లో 2275 పరుగులు చేశాడు. ఇటీవల ఐపీఎల్ 2025 సీజన్‌లో తన పవర్ ఏంటో చూపించారు. లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడిన ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ గ్రౌండ్‌లో సిక్సర్ల వర్షం కురిపించాడు. 14 మ్యాచ్‌ల్లో దాదాపు 200 స్ట్రైక్ రేట్‌తో 524 పరుగులు సాధించాడు. విడీస్ టీ20 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన పూరన్.. మరో 8 నెలల్లో పొట్టి ప్రపంచకప్ ఉండగా తప్పకోవడం గట్టి ఎదురుదెబ్బేనని చెప్పొచ్చు.**



# ఒళ్ళు జలదరింపజేసే 'అఖండ' తాండవం

వరస ఫ్లాపులు వెంటాడుతున్నప్పుడు బాలయ్య బాక్సాఫీస్ స్టామినాని బయట పెట్టిన బ్లాక్ బస్టర్ గా అఖండ అంటే అభిమానులకే కాదు మూవీ లవర్స్ కి సైతం ఒక స్పెషల్ మెమరీ. అక్కడి నుంచి వెనుదిరిగి చూసే అవసరం లేకుండా బాలకృష్ణ వరస హిట్లతో దూసుకుపోతూనే ఉన్నారు. వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ ఇలా ప్రతి ఒక్కటి విజయం అందుకున్నవే. ఇంతటి ట్రాక్ రికార్డు వేసిన అఖండకు సీక్వెల్ అంటే అంచనాలు మాములుగా ఉంటాయా. దర్శకుడు బోయపాటి శీనుతో ముచ్చటగా నాలుగోసారి జట్టు కట్టిన బాలయ్య ఈసారి మరింత శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నాడు.జూన్ 10 బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఒక రోజు ముందే టీజర్ ని కానుకగా ఇచ్చారు. కథేంటో రివీల్ చేయకపోయినా బొమ్మ ఏ స్థాయిలో ఉండబోతోందో విజువల్స్ ద్వారా చిన్న శాంపిల్ అయితే చూపించారు. ఎత్తైన మంచు కొండల్లో నిలువునా రౌద్రం నిండిన అఘోరా ఒంటి మీదకు పదుల సంఖ్యలో మెషీన్ గన్లు పట్టుకున్న శత్రువులు దాడి చేస్తారు. వాళ్ళను అంతమొందిస్తూ దీనికి కారణమైన వాడికి వార్నింగ్ ఇచ్చే సీన్ లో అఖండ విశ్వరూపం చూపించారు. మొదటి భాగం గెటప్ లో చివరి షాట్ లో చూపించగా మిగిలినదంతా కొత్తగా ఉంది. బాలయ్య దుస్తులు, ఆయుధాలు అన్నీ మారిపోయాయి. అంచనాలకు తగ్గట్టే బోయపాటి శీను అఖండ 2తో తాండవం చేయించబోయే భీభత్సాన్ని అభిమానులకు కిక్కిచ్చేలా అందించాడు. యముడైనా సరే శివాజ్ఞ లేనిదే ఏం చేయలేరనే సంభాషణతో కాన్సెప్ట్ ఏంటో చూచాయగా చెప్పారు. ఆది పినిశెట్టి కళ్ళను మాత్రమే రివీల్ చేసి గెటప్ దాచేశారు.

# చరణ్ సినిమాకే టైం చాలదు.. ఇక షారుఖ్ కూడానా



దర్శకుడు సుకుమార్ త్వరలో షారుఖ్ ఖాన్ తో ఓ సినిమా చేయబోతున్నాడని, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ సంస్థగా వ్యవహరిస్తుందని ముంబై మీడియా రెండు మూడు రోజులుగా తెగ ఊదరగొడుతోంది. ఇప్పట్లో ఇది జరిగే పని కాదనే వాస్తవాన్ని విస్మరించి తెలివిగా పుష్ప డైరెక్టర్ విత్ కింగ్ ఖాన్ అంటూ హెడ్డింగులు పెట్టి తెగ ఊరిస్తోంది. ప్రాక్టికల్ కోణంలో ఆలోచిస్తే ఇందులో నిజానిజాలేంటో బయట పడతాయి. ముందుగా సుకుమార్ చేతిలో రామ్ చరణ్ 17 అనే పెద్ద బాధ్యత ఉంది. ఇంకా స్క్రిప్ట్ ఫైనల్ కాలేదు. తన టీమ్ తో కలిసి తయారు చేసే పనిలో ఉన్నారు. ఎంతలేదన్నా ఇంకో రెండు మూడు నెలలు పట్టేలా ఉంది.ప్రీ ప్రొడక్షన్ కు మరో ఏడెనిమిది నెలలు అవసరం పడొచ్చని అంటున్నారట. అంటే మొత్తంగా సెట్స్ పైకి వెళ్ళడానికి అంతా కలిపి ఏడాది పైనే సమయం పడుతుంది. ఈలోగా పెద్ది ఈజీగా అయిపోతుంది కాబట్టి దాని తర్వాత త్రివిక్రమ్ తో రామ్ చరణ్ ఒక సినిమా చేసేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయానే వార్త నిన్నంతా హాట్ టాపిక్ గా మారింది. సో ఎలా చూసుకున్న సుకుమార్ దృష్టి మొత్తం ఆర్సి 17 మీదే ఉంది. ఒకవేళ షారుఖ్ ఖాన్ ఆసక్తి చూపించినా ఇంకో రెండేళ్ల తర్వాత సాధ్యం కావొచ్చు. ఎందుకంటే అతను కూడా భారీ బడ్జెట్ మూవీ కింగ్ మీద బోలెడు డబ్బు, సమయం పెట్టుబడిగా పెడుతున్నారు. సో షారుఖ్ విత్ సుకుమార్ ప్రస్తుతానికి ఊహాగానం మాత్రమే. ఇది ఎందుకు పుట్టినదంటే మైత్రి ఇటీవలే సన్నీ డియోల్ తో జాట్ రూపంలో మంచి హిట్టు కొట్టింది. దర్శకుడు గోపీచంద్ మలినేని తెలుగు వాసనలు నింపినా నార్త్ ఆడియన్స్ బాగానే రిసీవ్ చేసుకున్నారు.


# దేవిపై మళ్లీ మరక పడిరదే..



**టీనేజీలోనే సంగీత దర్శకుడిగా మారి, కొన్నేళ్లలోనే టాలీవుడ్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్లలో ఒకడిగా ఎదిగాడు దేవిశ్రీ ప్రసాద్. తనది పాతికేళ్ల సంగీత ప్రస్థానం. గత కొన్నేళ్లలో దేవి సంగీతంలో ఊపు తగ్గిందనే విమర్శలున్నప్పటికీ.. తన వర్క్ ఎథిక్ విషయంలో ఏ అభ్యంతరాలూ ఉండేవి కావు. కానీ ఈ మధ్య మాత్రం దేవి సమయానికి ఔట్ పుట్ ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పుష్ప-2 చిత్రానికి చివరి దశలో వేరే సంగీత దర్శకులతో ఆర్ఆర్ చేయించుకోవడానికి దేవి వర్క్ నచ్చకపోవడంతో పాటు ఆలస్యం కూడా ఓ కారణమనే చర్చ జరిగింది. దీనికి సంబంధించిన వివాదం చాలా రోజుల పాటు నానింది. తర్వాత సద్దుమణిగింది. ఐతే ఇప్పుడు దేవి చుట్టూ మరో వివాదం ముసురుకుంటున్నట్లు కనిపిస్తోంది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, అక్కినేని నాగార్జున ముఖ్య పాత్రల్లో తెరకెక్కిన కుబేర చిత్రానికి దేవినే మ్యూజిక్ డైరెక్టర్ అన్న సంగతి తెలిసిందే. ఇంకో పది రోజుల్లో ఈ సినిమా రిలీజ్ కావాల్సి ఉండగా.. ఇంకా కూడా పాటల పని పూర్తి కాలేదంటూ నిర్మాత సునీల్ నారంగ్ ఓ ఇంటర్వ్యూలో చెప్పడం అందరినీ షాక్‌కు గురి చేసింది. దేవి ఇంకా రెండు పాటలు ఇవ్వాల్సి ఉందని ఆయన వెల్లడిరచారు. దేవిని విమర్శించడం లాంటిదేమీ చేయలేదు కానీ.. ఇంకా రెండు పాటలు ఇవ్వాల్సి ఉందని మాత్రం సునీల్ చెప్పారు. ఇంకో పది రోజుల్లో రిలీజ్ ఉంటే ఇంకా పాటలు పెండిరగ్‌లో పెట్టడం ఏంటనే చర్చ జరుగుతోంది. కుబేర అనౌన్స్ అయి మూడేళ్లయింది. సినిమా సెట్స్ మీదికి వెళ్లి కూడా ఏడాదిన్నర దాటుతోంది. ఇంత టైం ఉన్నా దేవి సాంగ్స్ పూర్తి చేయడానికి ఇంత టైం తీసుకోవడం ఆశ్చర్యమే. కుబేర ప్రమోషన్లు ఇంకా ఆశించిన స్థాయిలో ఊపందుకోలేదు. టీం బయటికి వచ్చి ప్రమోషన్లు చేయడానికంటే ముందు ఆన్ లైన్లో పాటలు తీసుకొచ్చే బజ్ ఎక్కువ.**

# 'తమ్ముడు' రిలీజ్ డేట్ ఫిక్స్

శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న మూవీ 'తమ్ముడు'. ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. సోమవారం ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. ఈరోజు సాయంత్రం 5 గంటలకు ఈ సినిమా ట్రైలర్ విడుదల చేయబోతున్నట్లు క్రియేటివ్‌గా, ఎంటర్‌టైనింగ్ వీడియోతో తెలిపారు. ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ వీడియో ఫన్నీగా డిజైన్ చేశారు. తాను గట్టిగా అడిగినందు వల్లే ఈ చిత్ర రిలీజ్ డేట్‌ను ప్రకటించారని, ట్రైలర్ రిలీజ్ చేయమని అడిగితే చేస్తారని హీరోయిన్ వర్ష బొల్లమ్మ చెప్పగా, తాను అడిగితేనే మూవీ రిలీజ్ డేట్ చెప్పారని లయ అంటుంది. వీళ్లిద్దరితో పోటీ పడుతూ స్వస్తిక విజయన్, సప్తమి గౌడ, బేబి శ్రీరామ్ దిత్య తాము చెప్పడం వల్లే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటించారని అంటారు. ఇలా వీళ్లు గొడవ పడుతుండగా, దర్శకుడు శ్రీరామ్ వేణు వచ్చి 'మీ డౌట్స్ అన్నీ క్లారిఫై కావాలంటే ట్రైలర్ చూడండి' అని చెప్తాడు. ట్రైలర్ అనౌన్స్‌మెంట్ ఇలా సరికొత్తగా డిజైన్ చేయడం మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను ఈ సినిమాతో అందించబోతున్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు. ఓ మంచి కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా కచ్చితంగా విజయం సాధిస్తుందని మేకర్స్ చెప్పారు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in